# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 28 - జూన్ - 2026 : పేజీలు -12


## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబిక



**అనంతపురం జూన్ 27 మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలోని ఎంపీ క్యాంప్. కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన లబ్ధిదారులకు తన చేతుల మీద చెక్కులు పంపిణీ చేశాడు. చెక్కులు అందుకున్న వారిలో రామాంజనేయులు 111300 రూపాయలు, ధనుంజయ 35500 రూపాయలు,విజయ్ కుమార్ 40393 రూపాయలు,

మిగతా 2లో

## ఇంటి నుంచే దివ్యాంగులకు ప్రోత్సాహం మొదలు కావాలి



- ○ త్వరలోనే దివ్యాంగులకు కొత్త పింఛన్లు ఇస్తాం.. పరిటాల సునీత
- ○ కృత్రిమ అవయవాలు, సహాయక పరికరాలు ఉచితంగా పంపిణీ
- ○ మీరు ధైర్యంగా అడుగు వేస్తే.. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్న సునీత

**అనంతపురం, జూన్ 27 మనంన్యూస్ :** దివ్యాంగులను ప్రోత్సహించడం ఇంట్లో కుటుంబసభ్యుల నుంచి ప్రారంభం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో దివ్యాంగులకు అవసర మైన కృత్రిమ అవయవాలు, సహా యక పరికరాలనుఉచితంగా అంద జేశారు. రామగిరి, కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి మండలాలకు చెందిన 64 మంది దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికిగాను రూ.20లక్షలు

మిగతా 2లో



## ప్రసాదూ.. ఎందుకో వెనకపడుతున్నాడా !?



ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న నేతలు వీరే..

- ముఖ్య నాయకుల సమావేశమంటూ ముఖ్యులను దూరంగా..
- అర్బన్ పరిధిలో హెచ్చు మీరుతున్న అక్రమాలు, అవినీతి
- గాడి తప్పుతున్న అనంత నగర పాలక, ప్రభుత్వ ధర్మాస్పత్రి
- వారంలో మూడు రోజులు సొంత వ్యాపారంపై తలమునకలా ?
- ఆయా డివిజన్‌లలో జరుగుతున్న అభివృద్ధిని కూడా గొప్పగా ప్రచారం చేసుకోలేని పరిస్థితి
- ఎన్నికల్లో గెలుపు కోసం ముందుండి ప్రచారం చేసిన వారంతా.. నేడు 'టచ్ మీ నాట్'
- నేటికీ ప్రసాద్ వెన్నంటే కాపు కాసుకున్న ఊసరవెల్లులెన్నో..
- కొందరి మాయలో పడి అనంత చేసిన పనే ప్రసాద్ చేస్తున్నాడా?
- అప్రమత్తం కాకపోతే రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మూల్యం తప్పదా?
- ఇదీ అనంత అర్బన్‌లో చిత్ర 'విచిత్ర' రాజకీయం

~~అనంతపురం, జూన్ 27 మనంన్యూస్ :~~

అదేదో సెంటిమెంట్‌తో సోషల్ మీడియాలో అందరినీ హత్తుకునేలా మెప్పించిన "అన్నీ చేస్తున్నా.. నాన్న ఎందుకో వెనుకబడ్డాడు" అన్నట్లుగా.. అనంతపురం అర్బన్‌లో కూడా ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఎందుకో వెనకబడుతున్నాడా.. అన్నట్లుగా సొంత కూటమి పార్టీలోనే చర్చ జోరందుకుంది. 2024 ఎన్నికల ముందు అనంతపురంలో ఎన్ని డివిజన్‌లలో, ఎక్కడెక్కడ పార్టీ స్తంభాలాంటి వారున్నారో కూడా పెద్దగా, అంటే ఏ డివిజన్లో ఏ కాలనీ ఎక్కడ వస్తుందో కూడా తెలియని పరిస్థితి. అప్పట్లో ఆ కొందరిపై పూర్తిగా ఆధారపడి అన్నీ తెలుసుకుని.. నేడు ఆ కొందరు ముఖ్యులకు దూరంగా ఉన్నారన్న అపకీర్తిని మూటగట్టుకుంటున్నాడట మన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే. వారి వద్ద ఉన్న జనాన్ని, బలాన్ని, తెలివితేటలను కూడా దూరం పెట్టి.. వెన్నంటే ఉన్న కొన్ని ఊసరవెల్లుల మాయలో పడిపోతున్నారన్న విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో కుల వృద్ధుడిగా పేరు ఉన్న 'అనంత'లాంటి వారు కూడా గత ఎన్నికల్లో కేవలం ఆయన వెన్నంటే ఉన్న ఆ కొందరినీ నమ్మి, భారీ ఓటమి చవి చూశాడన్నది ఆ పార్టీలోని పలు శ్రేణుల అభిప్రాయం. నేడు అదే తప్పును, పంథాతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముందుకెళ్తున్నాడని అదే పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. అందుకు ఉదాహరణ లేకపోలేదట.. ఓ రెండు రోజుల కిందట అనంతపురం టీడీపీ అర్బన్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం అంటూ ఓ కార్యక్రమాన్ని

మిగతా 2లో

## డిజిటలైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి



- బిఎల్‌ఓలు బాధ్యతగా తమ పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి
- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

**అనంతపురం , కలెక్టరేట్ జూన్ 27 మనంన్యూస్ :** బిఎల్‌ఓలుబాధ్యతగా తమ పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి... అలసత్వం వహిస్తే చర్యలు తప్పవనీ, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లు నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం అనంతపురము పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలోఅనంతపురము రూరల్, అర్బన్, రాప్తాడు, బీకే సముద్రం తదితర దగ్గరలోని మండలాల బిఎల్ఓ లు తమ పరిధిలోని ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పురోగతి 80 శాతం కన్నా తక్కువ ఉన్న వారికి అవగాహన కల్పించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్ తో కలిసి పరిశీలించారు. పురోగతి తక్కువకు గల కారణాలను వారిని అడిగి కలెక్టర్ తెలుసుకుని, అవగాహన కల్పించారు. వారి పరిధిలోని ఓటర్లకు ఫోన్ చేసి వారు అందుబాటులో లేకపోవడానికి కారణాలు, వారి గృహ సంఖ్య నందు లేకపోవడం తదితర కారణాలు తెలుసుకుని వారికి ఈఎఫ్ ఫారాలు పంపిణీ, వివరాల నమోదు చేసే అంశం సమన్వయం చేసుకుని పురోగతి చూయించాలని ఆదేశించారు. ఈఎఫ్ ఫారాలు

మిగతా 2లో

## డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం... శ్రీ సత్యసాయి జిల్లాను డ్రగ్-ఫ్రీగా తీర్చిదిద్దాలి

- సరిహద్దుల్లో నిఘా పెంచాలి... పాత నిందితులపై నిరంతర పర్యవేక్షణ
- కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ కీలక ఆదేశాలు



**పుట్టపర్తి, జూన్ 27 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాను పూర్తిస్థాయి మాదకద్రవ్యాల రహిత (డ్రగ్-ఫ్రీ) జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమీక్షా సమా వేశంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, సరఫరా గొలుసును



గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గతంలో నమోదైన గంజాయి, డ్రగ్స్ కేసుల నిందితులు, రవాణాదారులు, మధ్యవర్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల్లో తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయాలని

మిగతా 2లో

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబిక

నరసింహప్ప 85000 రూపాయలు,శ్రీనివాస రావు 128430 రూపాయలు, రత్నమ్మ 56660 రూపాయలు, తిరుపతి నాయుడు 50000 రూపాయలు, సురేష్ 109507 రూపాయలు,రంగనాథ చౌదరి 141376 రూపాయలు, రాధాకృష్ణ 38795 రూపాయలు, భాగ్యలక్ష్మి ( ఆనంద్) 80090 రూపాయలు విలువగల చెక్కులను ఎంపీ అందజేశాడు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా కొంతైనా ఆదుకోవాలని , ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులుకు ఆర్థిక భరోసా కల్పించాలని, వైద్యానికి అయినటువంటి ఖర్చులను కొంతైనా ఆర్థిక వేసులుబాటు కల్పించాలని ప్రతిపాదనలో పంపించి చెక్కుల రూపంలో ఈరోజు లబ్ధిదారులకు నేరుగా అందించడంతో ఎంతో ఆనందంగా ఉందన్నాడు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడుకి, ఎంపీ అంబికా అన్నగారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని తమ కృతజ్ఞతలు కుటుంబ సభ్యులతో కలిసి తెలియజేశారు. లబ్ధిదారులకు చెక్కులు అందిం చడంలో జిల్లాలోని వివిధ గ్రామాలు మరియు పట్టణాల్లో లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# డిజిటల్లైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి

పూరింపు, డిజిటలైజేషన్అంశాలనుపరిశీలించి వారిని పలు వివరాలు అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. నేటి మధ్యాహ్నానికి పురోగతి ఉండాలని తెలిపారు. మెప్మా, డిఆర్డిఎ ప్రతినిధులు వారి పరిధిలోని గృహాల సందర్శన చేసి వారికి ఎస్ఐఆర్ పై తెలిపి బి ఎల్ ఓ ఈఎఫ్ ఫారాలు ఇస్తారని వాటిని పూరించడం తెలిపి మళ్ళీ వారికిఅప్పగించాలని,బిఎల్ఓ వివరాలు తెలపమని చెప్పామని తద్వారా త్వరితగతిన పూర్తి అవగాహనతో ఎన్యూమరేషన్ పూర్తికి అవకాశం ఉందనిబిఎల్వోలు, బిఎల్ఎసమన్వయంతో ఉదయంగృహ సందర్శనలు అయ్యాకమధ్యాహ్నంపైన ఒకకామన్ ప్రాంతంపోలింగ్కేంద్రంవద్ద ప్రజలకు అందుబాటులోఉండాలనిసూచించారు. కార్యక్రమంలోజిల్లా రెవెన్యూ అధికారి మలోలా,ఈఆర్ఓరామ్మోహన్,మున్సిపల్కమిషనర్జశ్వంత్రావు, ఉదయకుమార్, రాజా, ఎలక్షన్ డిటి కనక రాజు, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం... శ్రీ సత్యసాయి జిల్లాను డ్రగ్-ఫ్రీగా తీర్చిదిద్దాలి

సూచించారు.పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. పోలీసు, ఎక్సైజ్ శాఖలు ఉమ్మడి ఆపరేషన్లు నిర్వహిస్తూ డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

# ఫార్చునర్ కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**కదిరి రూరల్ జూన్ 27 మనంన్యూస్:** తలుపుల మండల పరిధిలోని ఉడమలకుర్తి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన భరత్ నరసింహ (23) శనివారం ద్విచక్రవాహనంలో వెళుతుండగా ఫార్చునర్ కారు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న తలుపుల ఎస్సై చెన్నయ్య ఘటన స్థలాన్నిచేరుకొని పరిశీలించి ,రోడ్డుప్రమాదంలో మృతి చెందిన భరతనరసింహమృతదేహాన్ని పోస్టుమార్టంకోసం కదిరిప్రభుత్వ ఏరియా ఆసుపత్రికితరలించారు. ఈసంఘటనపై మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెన్నయ్య తెలిపారు.





# ప్రసాదూ.. ఎందుకో వెనకపడుతున్నాడా !?

*(మొదటి పేజీ తరువాయి)*

నిర్వహించారు.అదేవిషయాన్ని మీడియాకు కూడాపంపారు.అయితే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఓసారి పరిశీలిస్తే.. ఎన్నికల ముందు.. ముందుండి ప్రచారంతో నడిపించిన వారు కనిపించకపోవడం, టికెట్లు తీసుకొని పార్టీలు ఫిరాయించిన వారు కనిపించడం, కేవలం పదవుల మాయలో బెల్లం చుట్టూ ఈగల మాదిరిగా తిరుగుతున్న వారు కూడా లేకపోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరే కాదు.. ఒకే పార్టీలో ఉండి అటు ఇటు చిచ్చుపెట్టే వెన్నుపోటు దారులు కూడా ఉన్నారని విశ్వసనీయ సమాచారం.ఇకఅర్బన్ ఎమ్మెల్యేకిఎన్నికల ముందుండి



నగరంలోని 48వ డివిజన్లో 30 ఏళ్ల మురుగు ముంపుకు మోక్షం ... అయినా పెద్దగా ప్రచారం చేసుకోలేని పరిస్థితి



నడిపించినవారు ఇప్పుడు టచ్మీ నాట్అని ఉన్న వారు ఎవరో కూడా ఆయనకే బాగా తెలుసట.

**గాడి తప్పుతున్న పాలన.. అనంత పరిధిలో హెచ్చు మీరుతున్న అక్రమాలు, అవినీతి !**

అనంతపురం అర్బన్ పరిధిలోని పలు ప్రభుత్వ విభాగాల్లో (ధర్మాస్పత్రి నగరపాలక సంస్థతో పాటు పలు విభాగాలు) అవినీతి, అక్రమాలు హెచ్చు మీరుతున్నాయన్నది జనం వాదన. నిన్నటి రోజు ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేసి చౌక దుకాణాల్లో అక్రమాలు చేస్తే ఉపేక్షించేది లేదని మీడియా ముఖంగా మందలించారు. గతంలో కూడా ఇదే పని ఆయన చేసినా.. చౌక బియ్యం మాత్రం ఇతర రాష్ట్రాలకు తరలడం ఆగలేదన్నది సివిల్ సప్లై, విజిలెన్స్, పోలీస్ శాఖ అధికారులకే బాగా తెలుసట. అయితే అర్బన్ ఎమ్మెల్యే ఇటీవల కాలంలో వారంలో ఓ మూడు రోజులు హైదరాబాదులోని ఆయన సొంత వ్యాపారంపై దృష్టి మళ్లిస్తున్నాడని, ఆయన లేని సమయంలోనే మరింత అవినీతికి కొందరు ఆజ్యం పోస్తున్నారన్న బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

**రెండేళ్లలో చేసిన అభివృద్ధిని కూడా పెద్దగా ప్రచారం చేసుకోలేని పరిస్థితి !**

సాధారణంగా గత పాలకులు ఏడాదికి ఓసారి తాము చేసిన అభివృద్ధి కొండంత ఉందని చేసినా.. ఇంకా చేస్తామని చెప్పుకునే పనులను మీడియా ముఖంగా తెలియజేసి గొప్పగా ప్రచారం చేసుకునేవారు. అయితే అర్బన్లో ఎమ్మెల్యే ప్రసాదు రెండేళ్లకు సంబంధించిన అభివృద్ధి పనులను మీడియా ముఖంగా ఎలాంటి ప్రచారం చేసుకోకపోవడం, అంతెందుకు 48వ డివిజన్లో 30 ఏళ్లుగా చేయని ఓ పనిని (నడిమి వంక పూడికతీత రెండు కిలోమీటర్ల తీసి ముప్పు నుండి ఎన్నో కాలనీలను కాపాడి) ఓ సరికొత్త రికార్డు సృష్టించారు. అయితే ఈ విషయంలో కూడా ఆయన పెద్దగా ప్రచారం చేసుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఈ రెండేళ్లలో ఆయన చేసిన అభివృద్ధి,చేయాల్సిన అభివృద్ధి పనులను **'మనం'** మరో కథనంలో వివరిద్దాం. అయితే ఏదేమైనా అనంతపురంఅర్బన్పరిధిలోమాత్రం.. "ఎందుకో ప్రసాదూ వెనకబడుతున్నాడా" అనే కార్యకర్తల వాదనకు, వేదనకు ఇప్పటికైనా ఫుల్ స్టాప్ పెడతాడా ! లేదా ! అన్నది వేచి చూడాల్సి ఉంది.



# ఇంటి నుంచే దివ్యాంగులకు ప్రోత్సాహం మొదలు కావాలి

మొదటిపేజీ తరువాయి...

విలువ చేసే పరికరాల్ని అందజేశారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ అలింకోవారు, సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందించారు. పెద్ద, మధ్యస్థ సైజు వీల్చైర్లు, వాకర్స్, ట్రైసైకిల్స్, 7 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు టీఎంఎల్ఎం కిట్స్, కమోడ్ సౌకర్యంతో కూడిన సీపీ వీల్చైర్లు, బీటీఈ డిజిటల్ వినికిడి పరికరాలు, పెద్దల కోసం రోలేటర్లు, బ్రెయిలీ కిట్లు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మేనరికపు వివాహాలు, జన్యులోపాల కారణంగా దివ్యాంగులుగా జన్మిస్తుంటారన్నారు. ఇలాంటి పిల్లలను ధైర్యంగా ముందుకు తీసుకెళ్తున్న తల్లిదండ్రులకు చేతులెత్తి నమస్కరిం చాలన్నారు. అయితే కొంత మంది మాత్రం దివ్యాంగులైన పిల్లల్ని చిన్న చూపు చూడటం, నాలుగు గోడల మధ్యనే ఉంచడం, మిగిలిన పిల్లలతో సమానంగా చూడకపోవడం వంటివి చేస్తున్నారన్నారు. దీని వలన వారిలో ఆత్మస్థైర్యం మరింత దెబ్బతింటుందన్నారు. వారిని బయటకు తీసుకెళ్లడం కొంత కష్టమే అయినా మొదట కుటుంబసభ్యులే నిర్లక్ష్యం చేస్తే వారిని ఎవరూ ఆదరించరన్నారు. వారు ధైర్యంగా అడుగులు ముందుకు వేస్తే.. పిల్లలు కూడా రాణిస్తారన్నారు. పక్క వారు ఏదో అంటారన్న ఉద్దేశ్యంతో వారిని ఇంటికే పరిమితం చేయవద్దన్నారు. ఇప్పటికి చాలా మంది దివ్యాంగులు ఇంటిలోనే పని చేస్తూ స్వియఆర్జన చేస్తున్నారని.. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మేనరికపు వివాహల గురించి కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ప్రభుత్వం కూడా దివ్యాంగులను ప్రోత్సహిస్తోందన్నారు. గతంలో మూడు వేలు ఉన్న పింఛన్ ను 6వేలు చేసిందని.. పూర్తి స్థాయిలో మంచానికి పరిమితమైన వారికి 15వేలు ఇస్తున్నట్టు తెలిపారు. దివ్యాంగ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని.. వారి సహాయకులకు 50శాతం రాయితీ ఇస్తున్నారన్నారు. ఇప్పుడు ఇంత ఖరీదైన పరికరాలనుఉచితంగాఅందజేస్తున్నారన్నారు.ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున పోరాడిన ఘన చరిత్ర మాది

**– సోలార్ ఎవరికి కల్పతరువు? – సోలార్ ప్రాజెక్ట్ కు సీపీఐ వ్యతిరేకం కాదు – సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్**

**కదిరి జూన్ 27 మనంన్యూస్:** రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున పోరాడిన ఘన చరిత్ర మాదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ పి కుంట లో ఎన్టిపిసి ప్రాజెక్టు 2011 నుండి 2014లో 4వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యురేనియం ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సంవత్సరాల పాటు పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ పార్టీదని తెలిపారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తనతో పాటు సీపీఐ నాయకులునారాయణ, రామకృష్ణ, ఈశ్వరయ్య, జగదీష్, కలిసి పెద్ద ఎత్తున భూ పోరాటం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం సీపీఐ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని,రైతుల భూములను బలవంతపు భూసేకరణ వద్దన్నారు. వ్యవసాయ భూములపై ఆధారపడి జీవిస్తున్న రైతుల పట్ల వ్యంగ్యంగా మాట్లాడడం సబబు కాదని హితవు పలికారు.బైపాస్ రోడ్డు నిర్మాణంలో కేవలం 3కరెంటు స్తంభాలు మారిస్తే సరిపోయే పనికి కమీషన్ల కోసం కక్కుర్తి పడుతూ,సోలార్ ప్రాజెక్టులోచిన్నచిన్నఉద్యోగాల పేరుతో కాంట్రాక్టర్స్ పేరుతో దోపిడీ అవతారం ఎత్తింది ఎవరో నియోజకవర్గం ప్రజలకు తెలుసన్నారు. పోరాటాలు మావి ప్రగల్భాలు మీవా అంటూ నిలదీశారు.ఇకనైనా రైతులను కమ్యూనిస్టు పార్టీని కించపరిచే విధంగా మరో మారు మాట్లాడిన భవిష్యత్తులో మరిన్ని పూర్తి విషయాలతో ప్రజలకు ముందుకు వస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. కాటమయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లజోడు పవన్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర, ఏఐటియూ సి నాయకులు మధు నాయక్, కార్మిక సంఘ నాయకులు చౌడప్ప, రమణ, సీపీఐ నాయకులు సూర్య నారాయణ రెడ్డి, చలపతి నాయుడు, రమణ పాల్గొన్నారు



# సమస్యలపై స్పందిస్తూ... ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారు..!

■ పనితీరుపై అన్ని వర్గాల నుంచి ప్రశంసల ■ అన్ని రాజకీయ పార్టీలు, ప్రజల సహకారంతో పరిపాలన



**ధర్మవరం అర్బన్ జూన్ 27, మనం న్యూస్:** పారదర్శకత, ప్రజలకు అందుబాటులో ఉండే తీరు, సమస్యలపై వెంటనే స్పందించే విధానం వల్ల ధర్మవరం కమిషనర్ వెంకటరమణయ్యకు ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. పట్టణాభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలనే సంకల్పంతో ఆయన కొనసాగిస్తున్న పనితీరుపై అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. “సమస్య చెప్పితే స్పందించే అధికారి“గా స్థానికుల్లో మంచి గుర్తింపు పొందుతున్నారు. c ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం 40 వార్డులు ఉన్నాయి, ఇందులో సుమారు 36000 గృహాలు, వాణిజ్య సముదాయాలలో దాదాపు1.55 లక్ష మంది జనాభా కలరు. ప్రజలకు మెరుగైన పురసేవలు అందించాలని లక్ష్యంతో...కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పట్టణంలోని వార్డుల్లో నిరంతరం పర్యటిస్తూ పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, రహదారులు తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కార్యాలయానికే పరిమితం చేయకుండా నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. పనుల్లో నిర్లక్ష్యం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులతో సమన్వయంకొనసాగిస్తూ,ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు అమలు చేయడంపై దృష్టి పెట్టారు. వార్డుల పర్యటనల సందర్భంగా స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపుతున్నారు.

**మార్పు కనిపిస్తుంది...** పారిశుద్ధ్య చర్యలు గతంలో అధ్వానంగా ఉండే పరిస్థితి. ప్రస్తుతం కమిషనర్ వెంకటరమణయ్య బాధ్యతలు తీసుకున్న అనంతరం కాస్త మెరుగుపడుతుంది. వారపు సంత వద్ద చెత్త తీయకపోవడంతో దుర్వాసన దుర్గంధం వెదజల్లతో ప్రజలు ముక్కును వేలు వేసుకునే పరిస్థితి ఉండేది. ఎప్పటికప్పుడు ప్రస్తుతం తొలగింపు చేస్తున్నారు. అదేవిధంగా ఎన్ ఎస్ గేట్ కి వెళ్లే రహదారి పక్కన వ్యర్థాలు చెత్త కుప్పలు రోజులు తరబడి నిలిచిపోవడం వల్ల ఆ దుర్వాసన తట్టుకోలేక వాటికి నిప్పు పెట్టే పరిస్థితి ఉండేది. వాటి వల్ల వాహన శోధకులు ప్రయాణం చేయాలంటే కళ్ళలోకి కాలిన బూడిద పడుతుందని ఆందోళన చెందే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం అక్కడ చెత్తకుప్పల్లేకుండా చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ ఉన్న వారితోనే పనులు చెక్కబెట్టే విధంగా కమిషనర్ చర్యలు తీసుకున్నారు.

**చెత్త తొలగింపుకు అద్దె వాహనాలు...** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజా ఆరోగ్యం మెరుగు కోసం మున్సిపల్ వద్ద ఉన్న ఆరు ట్రాక్టర్ల, రెండు పెద్ద, రెండు చిన్న కాంప్యాక్టర్లుతో పాటు 9 ట్రాక్టర్లు అద్దెకు తీసుకొని డంపింగ్ యార్డ్ కు చెత్తను తరలింపు చేస్తున్నారు. గతంలో వీటిలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు విమర్శలు కూడా ఉన్నాయి. వీటిలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచి చెత్తను తరలింపు చేయడానికి కృషి చేస్తున్నారు.

**పచ్చదనం పెంపుకు... 2000 మొక్కలు నాటించారు..** పట్టణంలోడివైడర్లు మధ్యలో నాటినమొక్కలుఎండిపోవడంతో పట్టణం కలహీ నంగం ఉండకూడదని లక్ష్యంతో ఎప్పటికప్పుడు వాటికి నీటిని అందిస్తూ పచ్చదనం పెంపొందిం చారు. దీంతోపాటు రెండు వేల వరకు మొక్కలు నాటించారు. వాటిపర్యవేక్షణచర్యలు చేస్తున్నారు. డివైడర్లు మధ్యలో పచ్చని మొక్కలతో కళకళలాడుతుంది.



**ప్రమాదాలు నివారించారు...** పట్టణంలో గత పాలకులు ఏర్పాటుచేసిన వీధి దీపాలు ఇనుప స్తంభాలు చిలుము పట్టి ప్రమాదకరంగా వాహన శోధకులపై పడుతున్నాయి. వీటి నియంత్రణ కోసం ఉన్న స్తంభాల వద్ద ఇనుప కడ్డీలతో సిమెంట్ కాంక్రీట్ వేయించారు. దీంతో ప్రమాదాలు తప్పాయి.పట్టణములో ఎల్ఈడి దీపాలు మరమ్మతులు కానీ కొత్తవి కానీ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ చర్యలు తీసుకుంటున్నారు. 25, 29వార్డులో ప్రజలు విన్నవించిన వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

**అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం: వెంకటరమణయ్య, మున్సిపల్ కమిషనర్, ధర్మవరం**



మంత్రి సత్య కుమార్ యాదవ్, తెలుగుదేశం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ మధుసూదన్ రెడ్డి,వివిధ పార్టీ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో సిబ్బందితో కలిసి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాను. ప్రజలు విన్నవించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే నా సంకల్పం. మా సిబ్బంది కూడా సహకరిస్తున్నారు వాటి వల్ల చిన్న చిన్న సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారం చేస్తున్నాము. భవిష్యత్తులో కూడా పట్టణ ప్రజలకు పుర సేవలు అందించడమే ధ్యేయం





# అక్రమ రిజిస్ట్రేషన్‌లపై చట్టరీత్యా చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 27 మనంన్యూస్ :** ఆస్తుల రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగినట్లు రుజువైతే చట్టరీత్యా చర్యలు తీసుకొని వాటిని రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సెక్షన్ 77 -ఏ కింద ఇదివరకే జరిగిన కొన్ని రిజిస్ట్రేషన్ల కేసుల గురించి జిల్లా జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వివిధ రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగినట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో.. వాటిని ప్రభుత్వ నియమ నిబంధన మేరకు పరిశీలించి రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా విధినిర్వహణలో భాగంగాఆయా రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోని అధికారుల వ్యవహరించిన తీరువల్ల క్రయ, విక్రయదారులకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్ ఆర్డీఓలు రామ్మోహన్,ఆర్బిఎస్కెశ్రీనివాస్,వసంతబాబు, కమిటీ కన్వీనర్ జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి శ్రీనివాసులు, కనేకల్ సబ్ రిజిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండో అధ్యక్షులును పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి రూరల్ జూన్ 27 మనంన్యూస్:** కదిరి రూరల్ మండల పరిధిలోని కే.బత్తలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సింగల్ విండో అధ్యక్షులు రామచంద్ర నాయుడు గత కొద్ది రోజులనుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవిషయాన్నితెలుసుకొన్నకదిరినియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శనివారం వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకోని, పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు టిడిపి మండల కన్వీనర్ హరి నాయకులు సిఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భరత్ నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి రూరల్ జూన్ 27 మనంన్యూస్:** తలుపుల మండల పరిధిలోని ఉడమలకుర్తి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన భరత్ నరసింహ (23) శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఫార్చునర్ కారు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలుసుకున్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి వెళ్ళి భరత్ నరసింహ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను, పరామర్శించి ధైర్యంగ వుండాలని ఓదార్చారు. ఇలాంటి సంఘటన జరగటం చాలా బాధకరం ఇలాంటి క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యం ఇవ్వాలని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తో పాటు టిడిపి మండల కన్వీనర్ శంకర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ హుస్సేన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా నాడ ప్రభు శ్రీ కెంపేగౌడ జయంతోత్సవ వేడుకలు

■ మడకశిరలో నాడ ప్రభు శ్రీ కెంపేగౌడ కాంశ్య విగ్రహం ఏర్పాటుకు పాటుపడుదాం ■ రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ



**మడకశిర,జూన్ 27,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్దగల మడకశిర నియోజకవర్గం కుంచిటిగర సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కుంచిటిగర కల్యాణమండపంలో శనివారం నాడ ప్రభు, బెంగళూరు నగర నిర్మాత, దార్శనికుడు శ్రీ కెంపేగౌడ వారి 517 వ జయంతోత్సవ వేడుకలను అత్యంత వైభంగానిర్వహించారు. రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని కుంచిటిగా వక్కలిగ సోదరులు కలిసి శ్రీ కెంపేగౌడ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంచి పెట్టారు. అదేవిదంగా జయంతోత్సవ వేడుకల్లో భాగంగా విందు భోజనం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాడ ప్రభు శ్రీ కెంపేగౌడ వారి సేవలను కొనియాడారు.వారి ఆశయాల సాధనకోసం నిదర్శనంగా మడకశిరలో నాడ ప్రభు కెంపేగౌడ కాంశ్య విగ్రహం ఏర్పాటుకు మనమందరం ప్రతి ఒక్కరు పాటు పాడుదామని చైర్మన్ లక్ష్మీ నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీమతి డాక్టర్ నళినిరంగేగౌడ, నియోజకవర్గంలోని వక్కలిగ సోదరులుకృష్ణమూర్తి,విశ్వనాథ్,భాస్కర్ రెడ్డి ,జక్కేపల్లిమంజునాథ్,శ్రీనివాస్, బాలకృష్ణ, చౌడప్ప, శ్రీరామప్ప, మాజీ సర్పంచ్‌లునారాయణగౌడ్ నారాయణప్ప, భీమప్ప సంఘం డైరెక్టర్లు, కుంచిటి వక్కలిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజాధనంపై ఇంత నిర్లక్ష్యమా...?

తుప్పు పట్టి పోతున్న రూ. లక్షల విలువైన వాహనాలు..



**ధర్మవరం అర్బన్ జూన్ 27, మనంన్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీ కార్యాలయం వెనుక వైపు రూ. లక్షలు విలువ చేసే యంత్రాలు ఎండకు, వానకు తుప్పు పట్టి పోతున్నాయి. మున్సిపల్ అధికారులు ప్రజాధనంపై ఇంత నిర్లక్ష్యమా అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. కనీసం ఆ యంత్రాలను వేలం వేస్తే కూడా మున్సిపాలిటీకి కొంతమేర ఆదాయం వస్తుంది. కానీ వాటిని పట్టించుకోకుండా ఉండడం వల్ల నిలిచిన యంత్రాలపై ముళ్లపదులు కమ్ముకున్నాయి. ఇప్పటికైనా ఆ శాఖ అధికారులు మేల్కొని నిరుపయోగంగా ఉన్న వాటిని వేలం వేయాలని ప్రజలు కోరుతున్నారు.



# పోలియో వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం

■ పల్స్ పోలియో చుక్కల అవగాహన ర్యాలీ ■ అంగవైకల్యం నుండి చిన్నారులను కాపాడుదాం ■ డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి
■ నేడే పోలియో ఆదివారం ■ జిల్లావ్యాప్తంగా ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం



**అనంతపురం, జూన్ 27 మనంన్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరు పోలియో నిర్మూలనకు తమ వంతుగా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖఅధికారి డాక్టర్ ఈబి దేవి కోరారు. శనివారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి జాతీయ పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రచార ర్యాలీని డిఎంహెచ్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓడా ఈ.బి.దేవి మాట్లాడుతూ ఈనెల 28 నుండి జూలై 1 వరకు జిల్లా వ్యాప్తంగా 5సంవత్సరాలులోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఖచ్చితంగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కలు వేయించడం వలన పిల్లలను దీర్ఘకాలిక వ్యాధుల బారి నుండి కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు. పోలియో టీకాల కార్యక్రమాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు సంబంధించి అవసరమైన మేరకు అన్ని ఏర్పాట్ల చర్యలు పూర్తయినట్లు డిఎంహెచ్ ఓ తెలిపారు. ముఖ్యంగా 0-5 సంవత్సరాల మధ్య వయసున్న 2,83,430మందిపిల్లలను గుర్తించడం జరిగిందని ,పోలియో చుక్కలు వేసేందుకు 5,247 మంది సిబ్బందిని నియమించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొని క్షేత్రస్థాయిలో నిర్వహణ పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ అర్బన్ ప్రాంతాలలో మొత్తం 1623 పోలింగ్ బూత్ లలో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని అందువల్ల ఆయా కుటుంబాల్లోని తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. బస్టాండులు, రైల్వేస్టేషన్ లు, జన కూడల్లో ప్రత్యేక బృందాలు మరియు మొబైల్ టీమ్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అవుతుందని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ పోలియో కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ట్స్ కళాశాల నుండి బయలుదేరిన ప్రజా చైతన్య అవగాహన ర్యాలీ పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్లకార్డుల ద్వారా నినాదాలతోక్లాక్ టవర్ మీదుగాసప్తగిరిసర్కిల్‌కు చేరుకొని మానవహారంగా ఏర్పడి ర్యాలీలో భాగస్వాములైన వారితో పోలియో నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని సందేశం ఇస్తూ డి ఎం హెచ్ఓ పోలియో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. ఈ. బి.దేవితో పాటు డిఐఓ డా. ప్రసన్న భారతి, డెమో నాగరాజు డిప్యూటీ డెమో లక్ష్మీనారా యణ హెచ్ ఇ ఓ గంగాధర్, సిడిపిఓ విజయలక్ష్మి ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విష్ణుప్రియ పలు స్వచ్ఛందసేవాసంస్థలు,అర్బన్‌హెల్త్‌సెంటర్ ఉద్యోగ సిబ్బంది ఆశఅంగన్వాడి కార్యకర్తలు నర్సింగ్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బూత్ స్థాయిలో వైఎస్సార్‌సీపీ చురుకుదనం.. ఎస్ఐఆర్ ధ్రువీకరణలో నాయకుల సమిష్టి కృషి



**లేపాక్షి, జూన్ 27, మనంన్యూస్:** హిందూపురం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి టి.ఎన్. దీపిక వేణు రెడ్డి ఆదేశాల మేరకు లేపాక్షి మండలంలోని బూత్ నంబర్లు 174, 175లో నిర్వహించినఎస్ఐఆర్ ధ్రువీకరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలుచురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్,జిల్లా అధికార ప్రతినిధి బిఎల్ఎ అంజన్ రెడ్డి,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్యాం ప్రసాద్ రెడ్డి, బూత్ నంబర్ 174 బిఎల్ఎ బింగిపల్లి భాస్కర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్సర్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు సాకీబ్‌తో పాటు శివప్ప, శ్రీనివాస్ రెడ్డి, అంజన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయ కులు బూత్ స్థాయిలో ఎస్ఐఆర్ధ్రువీకరణ ప్రక్రియనుపరిశీ లించి, అర్హులైన ప్రతిఓటరికి న్యా యం జరిగేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయా లని సూచించారు. కార్యక్రమాన్నివిజయవంతం చేయడంలోకార్యకర్తలకృషినివారు అభినందించారు.



## ప్రభుత్వ ఆదేశాలు పాటించండి

– అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి
– రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు



**సోమందేపల్లి టౌన్ జూన్ 27 మనంన్యూస్ :** ప్రభుత్వ ఆదేశానుసారం అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు ప్రక్రియలో పాల్గొని నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజ నేయులు పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈ డబ్ల్యూ ఎస్ చేనేతజౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆదేశాలమేరకు సార్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా గోరంట్ల రూరల్,గోరంట్ల టౌన్ అబ్జర్వర్ లతో కలిసి ఎగువ గంగంపల్లి,దిగువ గంగంపల్లి,మందలపల్లి,గోరంట్ల మేజర్ పం చాయతీ పరిధిలోని చౌడేశ్వరికాలనీ,రాజీవ్ కాలనీ,వంకస్కూల్,నాలుగవ వార్డ్ పంచాయతీలలో పర్యటించి సార్‌కార్యక్రమంగురించిఅవగాహన కల్పిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు, సార్ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు, క్లస్టర్,యూనిట్,బూత్, ఇంచార్జులునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

– ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 27 మనంన్యూస్ :** ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని, సిసికెమెరాల పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం ఉదయం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికలకమీషన్‌ఆదేశాలమేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాగ్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణతోనిరంతరంఅప్రమత్తంగాఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సామ్యూల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# నిండు జీవితానికి...రెండు చుక్కలు



**బొమ్మనహాల్ జూన్ 27 మనంన్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కురువల్లి,చంద్రగిరి సిద్దరాంపురం గ్రామాలలో పల్స్ పోలియో పై విద్యార్థుల తో ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే ప్రధాన ధ్యేయంగా "అప్పుడే పుట్టిన బిడ్డ వయసు 0-05 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ " పోలియో చుక్కలు వేయించాలని పోలియో మహమ్మారి నుంచి రక్షించుకునే ఉద్దేశ్యాంతో "రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి " అన్న నినాదంతో ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. 2014 సంవత్సరం నుంచి పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికీ పక్కనున్నటువంటి పాకిస్థాన్, ఆఫగనిస్తాన్, నేపాల్ ,భూటాన్ లాంటి దేశాల నుంచి పోలియో కేసులు రాకుండా చేయు ఉద్దేశ్యంతో ఈ పల్స్ పోలియో వేయడం జరుగుతుంది. పోలియో రహిత గ్రామం మరియు రాష్ట్రం దేశం ఉండాలని ఉద్దేశంతో ప్రజలందరూ గమనించి అప్పుడే పుట్టిన బిడ్డ వయసు నుంచి ఐదు సంవత్సరాల లోపల వయసున్న పిల్లలందరికీ రేపు ఆదివారం పిల్లలకు పోలియో చుక్కల మందు వేయించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బ రాయుడు ,వెంకటరాముడు ఎంఎల్‌ఎచ్ పి .రాధమ్మ, ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ,ఆశ లు సుగుణ, నాగవేణి, సునీత,వన్నూరమ్మప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన బత్తలపల్లి

■ భక్తుల మధ్య భేటీలు తీసుకున్న కాశీం స్వాములు ■ మతసామరస్యానికి ప్రతీకగా మొహర్రం ఉత్సవాలు
■ ఈ భేటీలకు ఏడు గ్రామాల స్వాములు రాక ■ భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు




**బత్తలపల్లి, జూన్ 27 మనంన్యూస్:** మొహర్రం ఉత్సవాల పురస్కరించుకొని బత్తలపల్లి జనసంద్రంగా మారింది. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి భక్తులతో నిండిపోయింది. ఆఖరు రోజున స్వామివారిని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు చేరుకున్నారు. గంటాపురం, వేల్పుమడుగు, పోట్లమర్రి, రాఘవంపల్లి, ఈదులముస్టూరు మల్కాపురం గ్రామాలకు చెందిన కాశీం స్వాములు ఉదయం ఇక్కడికి చేరుకోని బత్తలపల్లి కాశీం స్వామితో భక్తులహర్షధ్యానాల మధ్య భేటీలు తీసుకున్నాయి ఆ సమయంలో భక్తులు చక్కెర బెల్లం స్వామి వారులకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**భేటీలను తిలకించిన వేలాది మంది భక్తులు...** కాశీం స్వాముల భేటీలను ఉమ్మడి జిల్లా అనంతపురం నుంచే గాక బెంగళూరు వంటి నగరాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఇక్కడికి చేరుకొని బొప్పేపల్లి ఖాసీంస్వామి భేటీలను తిలకించారు. నాలుగు రోడ్ల కూడలిలో ఎక్కడా కూడా ఇసకేతే రాలనంత మంది భక్తులు చేరుకున్నారు. ఈ మొహర్రం ఉత్సవాలు గూగూడు తర్వాత బత్తల పల్లిలోనే అంగరంగ వైభవంగా జరుగుతున్న విష యంతెలిసినదే. అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొని శాంతి సౌభ్రాతృత్వాలను చాటుకున్నారు.



**చిందులు తొక్కిన మహిళలు, యువకులు...** మహిళలు యువకులు విరివిరిగా డబ్బులు ముందర చిందులు తొక్కడంతో చూపరులను ఆకట్టుకున్నాయి. బత్తలపల్లి కి చెందిన యువకులు అందరూ కలిసి ఖాసీం స్వామి పేరు మీదున్న డ్రస్సును ధరించి చిందులు తొక్కడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళలు కూడా డబ్బులు అలావ్ తొక్కారు.

**భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు...**మొహర్రం ఉత్సవాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బత్తలపల్లి పోలీసులు ముందస్తుగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బత్తలపల్లి సీఐ ప్రభాకర్ గౌడ్, ఎస్సై సోమశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను రప్పించి ముందస్తుగా చర్యలు తీసు కుని బందోబస్తును నిర్వహించారు. మండలంలోని ఏడు గ్రామాలకు చెందిన కాశీం స్వాములు ఇక్కడ భేటీకి కలుస్తుండడంతో ఏదైనా సంఘటనలు జరగవచ్చు అని ముందస్తుగా చర్యలు తీసుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: పరిటాల శ్రీరామ్

**ధర్మవరం అర్బన్, జూన్ 27 మనం న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను విన్న శ్రీరామ్ మాట్లాడుతూ, అందిన ప్రతి ఫిర్యాదును పీజీఆం ్ఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళా ్తమని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సమస్యకు బాధ్యతాయుతంగా స్పందిస్తామని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులతో



ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘంచేపడుతున్నస్పెషల్ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలుపై పట్టణ, మండలాల వారీగా నాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పార్టీ శ్రేణులు, బూత్ స్థాయి ఏజెంట్లు, ముఖ్య నాయకులు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఓటరు మ్యాపింగ్ డిజిటలైజేషన్‌లో ధర్మవరం నియోజకవర్గం వెనుకబడిందని పేర్కొన్న శ్రీరామ్, బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ సీడ్స్ చైర్మన్ కమతం కాటమయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు సుధాకర్, పురుషోత్తం గౌడ్ భీమనేని ప్రసాద్ నాయుడు, విజయ సారథి, మాధవరెడ్డి,రాంపురం శీన, సింగల్ విండో అధ్యక్షుడు మేకల రామాంజనేయులు, దర్శనమల జంగం నరసింహులు, అమర,విజయ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో అవినీతి బహిర్గతమవుతుందనే దాడులు

■ చంద్రబాబు, నారా లోకేష్ డైరెక్షన్‌లోనే అరాచకాలు ■ రాజధానికి భూములు ఇవ్వకపోతే కక్షసాధింపులకు దిగుతారా?
■ ఇప్పటి వరకు భూములిచ్చిన రైతులకు ఏం న్యాయం జరిగింది ■ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జూన్ 27 మనం న్యూస్ :** రాజధాని పేరుతో అమరావతిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రాజధానికి భూములు ఇవ్వని రైతులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని, చివరకు రైతుల భూముల్లోకి నీళ్లు వదులుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం రైతులు, రైతు పరిరక్షణ కమిటీ నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం వెళితే ఉండవల్లిలో టీడీపీ మూకలు దాడులకు పాల్పడ్డాయని తెలిపారు. ఇటీవల రాజధాని ప్రాంతంలోని రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ సమస్యలు తెలియజేసి న్యాయసాయం చేయాలని కోరితే రైతు




పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల ఆహ్వానం మేరకు శనివారం పొలాలను పరిశీలించేందుకు వెళితే టీడీపీ గూండాలు రాళ్లు, కర్రలతో దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతుల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై పోలీసుల సమక్షంలోనే దాడులు చేయడం దుర్మార్గమని తెలిపారు. రాజధాని పేరుతో భూములు తీసుకున్న రైతులకు న్యాయం చేయాలన్నారు. అమరావతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు బాహ్య:ప్రపంచానికి తెలియకుండా చేయడమే లక్ష్యంగా టీడీపీ మూకలుభయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదంతా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ డైరెక్షన్‌లోనే జరుగుతోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రశ్నించే గొంతులను నొక్కడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాజధాని ప్రాంతంలో అన్యాయానికి గురవుతున్న రైతులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రైతు సేవాకేంద్రం ఇన్‌చార్జి పల్లపు రాజేష్ బాబు

– పరామర్శించిన వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు



**మడకశిర, జూన్ 27 మనంన్యూస్:** హిందూపురం రైతు సేవాకేంద్రం ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్న మడకశిర మండలం క్యాంపురం గ్రామానికి చెందిన పల్లపు ఎన్. రాజేష్ బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడటంతో ఆయనను వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతి నిధులు, రాజకీయ నాయకులు, రైతులు, స్నేహితులు మరియు మిత్రులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే రాజేష్ బాబు గత శుక్రవారం హిందూ పురంలో విధులు ముగించుకుని మడకశిరకు తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. బైక్ అదుపుతప్పి కిందపడటంతో చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే ఆయనను హిందూపురంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. రాజేష్ బాబు త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతంగా కోలుకోవాలని వ్యవస్యాయ శాఖ అధికారులు,సిబ్బంది, రైతులు,అయన స్నేహితులు,అభిమానులు ఆకాంక్షించారు. తదుపరి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు వెళ్లిన రాజేష్ బాబు ప్రస్తుతం నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే పూర్తిగా కోలుకుని మళ్లీ రైతుల సేవలో పాల్గొంటానని ఆయన తెలిపారు.

# జిల్లడగుంటలో తాగునీరు వృథా

– పట్టించుకునే నాథుడే లేక గ్రాస్తులకు తప్పని వృథా



**మడకశిర,జూన్ 27,మనంన్యూస్:** మడకశిర మండలం,వైబి హళ్లి పంచాయతీ జిల్లడగుంట గ్రామంలో తాగు నీటి సరఫరా పైపు లైన్ పగిలి పోవాడంతో గత మూడు నెలలుగా తాగునీరు వృథాగా గుంతల మయం అవుతున్నను పట్టించుకునే నాథుడే కనబడక పోవడంతో ఆ గ్రామస్తులు తాగేందుకు గుక్కెడు నీరు కోసం ప్రజలు పడుతున్న వృథా అంతా ఇంతా కాదని గ్రామస్తులు,ముఖ్యంగా మహిళలు లబోదిబోమం టున్నారు. జిల్లడగుంట గ్రామంలో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా గ్రామంలో తాగునీటి సరఫరా అస్త వ్యస్తంగా తయారు కావడంతో ప్రజలు తాగునీరు కోసం నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు,మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామంలో తాగునీటి పైపు లైన్ పగిలిపోయి బోరుబావి నుంచి గ్రామంలోకి సరఫరా అయ్యే నీరు అంతయు అక్కడే గుంతలో నిలిచి పోయిన విషయాన్ని ప్రజా ప్రతినిధులకు,పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బందికి ఎన్ని సార్లు విన్నవించినప్పటికి కూడా ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మత్తుకు వచ్చిన పైపు లైన్ రిపేర్ చేయించి గ్రామంలో సక్రమంగా తాగునీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరారు. లేని పక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ముట్టడిస్తామని గ్రామ మహిళలు హెచ్చరించారు.

# పేదలకు అన్నదానం

**అనంతపురం, జూన్ 27 మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం, శ్రీ విఘ్నేశ్వరాయ నమః శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్ అన్నప్రసాద సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూసుదూరప్రాంతాల నుంచిఆసుపత్రికివచ్చే పేదలు ఆకలి తీర్చడానికి అదృష్టం ఉండాలన్నారు. దేవుడు మాకు ఇచ్చిన కొంతలో పేదలకు ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. బాధ్యతగా పేదల ఆకలి తీర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇవాళ దాదాపు 200 మందికి పైగా అన్నదానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, కిష్టప్ప రామకృష్ణ, రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అనంత యువకుడికి లండన్‌లో అరుదైన గౌరవం





– గొర్తి ఉదయ్ కిరణ్‌కు బ్రిటన్ పార్లమెంట్‌లో ఘనసత్కారం

**అనంతపురం, జూన్ 27 మనం న్యూస్ :** నగరానికి చెందిన యువ పరిశోధకుడు, సామాజిక అధ్యయనశీలి గొర్తి ఉదయ్ కిరణ్ కు లండన్ లో అరుదైన గౌరవం దక్కింది. ఈ వేడుకలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) సంస్థ సిఈఓ సంతోష్ శుక్లా, రాజేష్ శుక్ల, బ్రిటన్ పార్లమెంటు సభ్యులు గరేత్ బకాన్, వీరేంద్ర శర్మ, మిస్ ఇంగ్లాండ్ లిమిటెడ్ డైరెక్టర్ యాంజీ బిస్లె తదితరులు అవార్డును అందజేశారు. "గ్రామీణ యువతపై సోషల్ మీడియా ప్రభావం : ఒక అధ్యయనం" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ సభా మందిరంలో ఉదయ్ కిరణ్ ను ఘనంగా సత్కరించారు. ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ నల్లాని రాజేశ్వరి, ప్రభుత్వ హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి దంపతుల కుమారుడైన ఉదయ్ కిరణ్ ను ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ., సోషియాలజీ పూర్తి చేసిన ఉదయ్ కిరణ్ ప్రస్తుతం పోటీపరీక్షలకు సిద్ధమవుతున్నారు. అనంతపురం రామ్ నగర్ లోని ఉదయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐదవ తరగతి వరకు ప్రాథమికవిద్య నభ్యసించారు. ఇక్కడ జాతీయ రహదారి లోని శ్రీ చైతన్య పాఠశాలలో 6, 7 తరగతులు పూర్తి చేశారు. బెంగళూరు వద్ద ఆకాష్ ఇంటర్నేషనల్ స్కూల్లో 9 నుంచి 12వ తరగతి వరకూ సిబిఎస్ఈ సిలబస్ లో మంచి ఫలితాలు సాధించారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ చదువుతూ, కెపి 21వ సెంచరీ ఐఏఎస్ అకా డమీ లోయూపీఎస్సీపరీక్షలకు ప్రాథమిక శిక్షణ పొందారు. బి.ఏ., (ఈపిపి) పూర్తిచేశాక, ఢిల్లీలోని ప్రముఖ శిక్షణా సంస్థ నుంచి ఆన్లైన్ ద్వారా తర్ఫీదు పొందుతున్నారు. అంతర్జాతీయంగా సింగపూర్, దుబాయ్, బ్రిటన్ వంటి దేశాలను సందర్శించారు. దేశంలో ప్రసిద్ధి పొందిన విద్యావేత్తలు, సామాజికవేత్తలను వ్యక్తిగతంగా కలిసి పలు అంశాలపైచర్చించిమంచిఅవగాహనను పెంచుకు న్నారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు రాస్, పాస్, ఆర్.డి.టి. ల కార్యక్రమాలను ప్రత్యేకంగా పరిశీలించారు. వారు నిర్వహిస్తున్న అనాథల, అంధుల, వృద్ధుల ఆశ్రమాలను తరచూ సందర్శించారు. ఎస్వీ యూనివర్సిటీలో ఎం.ఏ., (సోషియాలజీ) చదివే కాలంలో ప్రాజెక్టు వర్క్ గా చేసిన అంశం మీద ఆసక్తితో మరింత లోతుగా అధ్యయనం సాగించారు. రాయలసీమ జిల్లాల్లోని పలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి, అక్కడి యువత మీద సామాజిక మాధ్యమాల ప్రభావం గురించి ప్రత్యేక అధ్యయనం చేశారు. నగరాలతో పాటు గ్రామాలను కూడా సోషల్ మీడియా బాగా ఆకర్షించినట్లు గమనించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై కూడా ప్రత్యేక అధ్యాయాల్లో లోతుగా చర్చించారు. ఫలితాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసిన ఉదయ్ కిరణ్ తనదైన శైలిలో విశ్లేషించారు. మెంటార్ చంద్రశేఖర్, తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహంతో తన పరిశోధనా పత్రాలను "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్" (లండన్) వారి దృష్టికి తీసుకెళ్లారు. సామాజిక అంశాల పట్ల ఇతనికున్న ఆసక్తి, అవగాహనను గుర్తించిన ఆ సంస్థ సిఈఓ సంతోష్ శుక్లా ప్రత్యేకంగా లండన్ కు ఆహ్వానించారు. సాక్షాత్తూ బ్రిటన్ పార్లమెంట్ లోని సభామందిరంలో ఘనంగా సత్కరించారు. అక్కడి పార్లమెంట్ సభ్యుల డైనింగ్ హాల్ లోనే బ్రిటిష్ అధికారులు, ఎంపి లతో కలిసి గౌరవంగా విందును కూడా ఏర్పాటు చేశారు. బ్రిటన్ పార్లమెంట్ ను సందర్శించే అరుదైన అవకాశం తనకు రావడం పట్ల సామాజిక పరిశోధక విద్యార్థి గొర్తి ఉదయ్ కిరణ్ ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశంలో గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక సాధికారత కోసం భవిష్యత్తులో తన వంతు కృషి సాగిస్తానని ఉదయ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇది గొప్ప మైలురాయి : సిఈఓ..వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తన 10వ సమ్మిట్ – అంతర్జాతీయ అవార్డుల ప్రదానోత్సవం యూకే పార్లమెంట్‌లోని ప్రతిష్టాత్మకమైన హౌస్ ఆఫ్ కామన్స్, ప్యాలెస్ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్‌లో ఘనంగా జరిగిందని అధికారికంగా ప్రకటించింది. ఈ వేడుక సంస్థ చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన సమావేశాలలో ఒకటిగా నిలవనుంది. ఈ విశిష్టమైన వేడుక, యూకే (యునైటెడ్ కింగ్‌డమ్), యూఎస్ఏ (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా), రష్యా, ఫ్రాన్స్, ఇటలీ, ఇండియా, నేపాల్, కజకిస్తాన్,కెనడా,మెక్సికో,పోర్చుగల్, స్పెయిన్, స్విట్జర్లాండ్, బెల్జియం, జర్మనీ, ఈజిప్ట్, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, పోలాండ్, జపాన్, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాల నుండి వచ్చిన అత్యుత్తమ వ్యక్తులు, సంస్థలను సత్కరించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ప్రజా సేవ, దౌత్యం, వ్యాపార రంగాలలో రాణించిన వారిని కీర్తించింది. ఈ వేడుకలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) సంస్థ సిఈఓ సంతోష్ శుక్లా, రాజేష్ శుక్ల, బ్రిటన్ పార్లమెంటు సభ్యులు గరేత్ బకాన్, వీరేంద్ర శర్మ, మిస్ ఇంగ్లాండ్ లిమిటెడ్ డైరెక్టర్ యాంజీ బిస్లె తదితరులు అవార్డును అందజేశారు. ప్రపంచ ప్రముఖులు, క్యాబినెట్ మంత్రులు, దౌత్యవేత్తలు, విధాన రూపకర్తలు, అంతర్జాతీయ వ్యాపార నాయకులు వంటి ఉన్నత స్థాయి ప్రతినిధులు హాజరయ్యారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. విభిన్న దేశాలు, రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్న ఈ వేడుక, అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించి, అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేస్తుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. ప్రపంచ ఐక్యత, గుర్తింపు, పురోగతిని ప్రోత్సహించడంలో ఈ వేడుకల ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ సంతోష్ శుక్లా సభలో ప్రకటన చేశారు. ఈ వేడుక శ్రేష్ఠతను గౌరవించడమే కాకుండా, ప్రపంచ పరివర్తన దిశగా సామూహిక బాధ్యతను ప్రేరేపిస్తుందని ఆయన పేర్కొన్నారు. దాని అంతర్జాతీయ ప్రభావం, ఉన్నత స్థాయి భాగస్వామ్యంతో, 10వ సమ్మిట్ – అవార్డుల ప్రదానోత్సవం యూకే పార్లమెంట్ నడిబొడ్డున ఒక మైలురాయి సమావేశంగా నిలుస్తుందని వాగ్దానం చేశారు.

## నిడగల్లు శ్రీ యోగా నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,జూన్ 27, మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన భక్తుల కోరికలను తీర్చేశ్రీయోగా లక్ష్మీనరసింహ స్వామికి జేష్ఠ మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలి పారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు, కుంకుమర్చనలు జరిపి పంచా మృతభిషేకం ప్రత్యేక అలం కరణ చేసి నైవేద్యం సమర్పించి మహామంగళహారతినిచ్చి,భక్తులకు తీర్థప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్ర మంలో ఈ ప్రాంత వాసులే కాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురం జిల్లాలకుచెందినవివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రతిభకు ఘన గౌరవం..

త్రిబుల్ ఐటీ విద్యార్థులకు ఘన సన్మానం చేసిన
శ్రీ వీరభద్ర అన్న ప్రసాద సేవా ట్రస్ట్

**లేపాక్షి, జూన్ 27, మనం న్యూస్:** గత ఏడాది పదో తరగతిలో ప్రతిభ కనబర్చి ప్రతిష్టాత్మక త్రిబుల్ ఐటీ ప్రవేశం పొందిన పవన్, హరీష్ కుమార్, నితిన్, నాని విద్యార్థులను స్థానిక శ్రీవీరభద్రఅన్నప్రసాదం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మం డల తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, విద్యాశాఖ అధికారులు నాగరాజు నాయక్, కుల్లాయప్పహాజరయ్యారు. ఈసందర్భంగా ప్రభుత్వపాఠశాలల్లో చదివిన విద్యార్థులు త్రిబుల్ ఐటీ సీట్లు సాధించడం గర్వకారణమని, మరింత మంది విద్యార్థులు ఉన్నతలక్ష్యాలను చేరుకునేలా కృషిచేయాలనివారుఆకాంక్షించారు.ట్రస్ట్ తరఫుననలుగురువిద్యార్థులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించడంతో పాటు తలారూ. 2,500నగదుప్రోత్సాహకాన్నిఅందజేశారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నఅతిథులనుకూడాట్రస్ట్‌సభ్యులుశాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు.



## కలగళ్ల అంబేద్కర్ కాలనీ ప్రధాన రహదారి బురదమయం



- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు
- చిన్నారులకుపొంచి ఉన్న ప్రమాదం మలేరియా డెంగు బారిన పడే ప్రమాదం
- హెల్త్ కేర్ సెంటర్ సిబ్బంది పర్యవేక్షణ లోపం కనీస పర్యవేక్షణ కరువైన వైనం
- టిడిపి నాయకులు అడ్డుపడుతున్నారని పంచాయతీ సెక్రెటరీ వివరణ

**కూడేరు జూన్ 27 (మనంన్యూస్) :** మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలోని స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీలో ఎస్సీ కాలనీ ప్రధాన రహదారిలో రోడ్డు కాస్త బురదమయం తాండవిస్తుంది స్థానిక ప్రజలను వివరణ కోరగా చాలా రోజుల నుంచి ఈ సమస్య ఉందని స్థానిక పంచాయతీ సెక్రెటరీ చంద్రమౌళికి తెలియజేశామని అయినప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ప్రజలు మీడియాకు వివరించారు అసలే వర్షాకాలం ప్రారంభమైన వేల ప్రధాన రహదారి బురదమయం తాండవిస్తునడంతో చిన్నారులకు డెంగు మలేరియా వ్యాధిన పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారుఈవిషయమై స్థానిక పంచాయతీ సెక్రెటరీ చంద్రమౌళి మొబైల్ ద్వారా వివరణ అడగగా తాను నగదు వేయడానికి సిద్ధంగా ఉన్నానని ఇక్కడ ఉన్నటువంటి నాయకులు అడ్డుపడుతున్నారని విభిన్న వాదనలు చెప్పారు ఏది నిజం ఏది అబద్దం అనే విషయం అలా ఉంచితే వర్షాకాలం





లో రోడ్డులన్నీ పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత స్థానిక పంచాయతీ సెక్రెటరీ హెల్త్ కేర్ సిబ్బంది పర్యవేక్షణ ముఖ్యంగా గ్రామంలో ఉండాలి అయితే ఇక్కడ పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యం హెల్త్ కేర్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది స్థానిక మండల ఎంపీడీవో చొరవ తీసుకొని బురదమయమైన రోడ్లను మరమ్మత్తు చేయాలని స్థానిక ప్రజలు మీడియా ద్వారా తెలియజేశారు

## ఘనంగా వలస అగ్రహారం గ్రామాల్లో రైతన్న మీ కోసం వారోత్సవాలు

– మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్



**అమరాపురం,జూన్ 27,మనంన్యూస్:** అమరాపురం మండలం పంచాయతీ కేంద్రాలు అయిన వలస,వి.అగ్రహారం గ్రామాల్లో శనివారం రైతన్న మీకోసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. 'రైతన్న నీ కోసం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్.గణేష్,టిడిపి మాజీ మండల కన్వీనర్ ఎల్.శివరుద్రప్ప,మాజీ సర్పంచులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాల్లోని రైతు కుటుంబాలను సందర్శించి ఖరీఫ్ సీజన్‌లో అమలు చేయనున్న పథకాలు, వ్యవసాయ సాంకేతికతలు, పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించడం జరిగిందన్నారు.రైతులకు ఏపీఏఐ ఎంఎస్ 2.0 ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం, యాప్ ద్వారా ఎరువుల పంపిణీ ప్రక్రియ గురించి అధికారులు క్షుణ్ణంగా వివరించారన్నారు. అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేయవద్దని, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడిపై రైతులకు విలువైన సలహాలుఅందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవచ్చని ఏఓ మంజునాథ్ వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,మండలకూటమి నాయకులు, టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, టిఎన్టియుసికార్యదర్శి మంజునాథ్, స్థానిక రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 29న తులసి దామ వృద్ధాశ్రమంలో ఒక్కరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు

– విజయవంతం చేయండి ఆశ్రమం నిర్వాహకులు




**మడకశిర,జూన్ 27,మనంన్యూస్:** ఇదేనెల 29న సోమవారం మడకశిర పట్టణం సమీపంలోని,పెనుకొండ రోడ్డులో గల శ్రీ తులసి దామ వృద్ధాశ్రమం వద్దగల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ఒక్కరికోసం అందరు అందరి కోసం ఒక్కరు కార్యక్రమంను నిర్వహించనున్నట్లు ఛత్రం శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం,శ్రీ తులసి దామ వృద్ధాశ్రమం నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూగత నెలలో ప్రారంభించిన ఈ కార్యక్రమశీను తిరిగి ఈనెల 29న నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున ఈ కార్యక్రమాలకు విచ్చేసి అందరితో పాటు మనం కూడా ఆ దేవదేవుని ప్రార్థిస్తూ మీ కోరికలు కష్టాలు స్వామి వారికి విన్నవించి ఇక్కడే వదిలి వెళ్ళండి అని వారు తెలిపారు. ఆ దేవదేవుడు మీ సమస్యకు పరిష్కారమ చూపుతరన్నారు. ప్రతినెల పౌర్ణమి రోజు జరుగు ఈ కార్యక్రమంనకు హిందూ బాంధవుల ప్రార్ధనాల కార్యక్రమానికి హాజరై ఆ దేవదేవునిఆశీస్సులతోవెళ్ళవలననియావన్మంది భక్తులకు వారు విన్నవించారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా కో ఆర్డీనేటర్ గా హలుకూరు కాంతరాజు

మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు



**మడకశిర,జూన్ 27,మనంన్యూస్:** రాయలసీమ ఎత్తిపోతలపథకం, రాయల సీమ ప్రాజెక్టుల సాధన టాస్క్ ఫోర్స్ కమిటి శ్రీ సత్య సాయి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి కో ఆర్డీనేటర్ గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు హలుకూరు కాంతరాజును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జరిచేసింది.ఈ సందర్బంగా హలు కూరు కాంతరాజు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మక విశ్వాసం ఉంచి శ్రీ సత్య సాయి జిల్లా టాస్క్ ఫోర్స్ కో ఆర్డినేటర్గా ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షులు,మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికి ప్రత్యేకకృతజ్ఞతలుశుభాకాంక్షలు తెలియజేయడం జరిగి ంద న్నారు.రాష్ట్ర రాయలసీమ ఎత్తిపోతల పథకం,రాయలసీమ ప్రాజెక్టులు సాధన టాస్క్ ఫోర్స్ కమిటి ఏర్పాటులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా టాస్క్ ఫోర్స్ జిల్లా కమిటీలో తనకు కో ఆర్డీనేటర్ అవకాశం కల్పించడంతో తనకు మరింత బాధ్యతలు పెరిగాయన్నారు.ఈ కమిటీలో తనతో పాటు సభ్యులుగా వైసిపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ చరణ్,రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిలను పార్టీ అధిష్టానం నియమించినట్లు హలుకూరు కాంతారాజు తెలిపారు.

## రేపు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదు

– జిల్లా ప్రజలు గమనించాలి – జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 27 మనం న్యూస్ :**
భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బుక్కరాయసముద్రం మండలంలోని కేంద్ర విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ) స్నాతకోత్సవంలో జూలై1న పాల్గొనేందుకు వస్తున్నందున, వివిఐపిల పర్యటన కోసం నియమించబడిన అధికారులందరితో ముందస్తు భద్రతా సమన్వయం చేస్తు న్నందున, ఈనెల 29వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు ఎవరూ రాకూడదని తెలిపారు.

## ఎస్ఐఆర్‌లో బీఎల్ఏలే చాలా కీలకం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

- వారు ప్రతి ఇంటికి వెళ్లేలా నాయకులు చొరవ తీసుకోవాలి
- రామగిరి మండల నాయకులకు ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమం
- ఎస్ఐఆర్ విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం వద్దని సూచన



**అనంతపురం, జూన్ 27 మనంన్యూస్ :** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో బూత్ లెవల్ ఏజెంట్లదే కీలకమని.. వారు ప్రతి ఇంటికి వెళ్లేలా నాయకులు చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ శాఖ అతిథి గృహంలో మండల నాయకులతో ఎస్ఐఆర్ పై సమావేశం నిర్వహించారు. బీఎల్ఏలు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీలు, డ్రాఫ్ట్ జాబితా పరిశీలన, అభ్యంతరాల ప్రక్రియ తదితర అంశాలపై చర్చించారు. ఇప్పటి వరకు బీఎల్ఏ లు ఎంత వరకు డోర్ టూ డోర్ పూర్తి చేశారన్నది ఆరా తీశారు. కొన్ని చోట్ల ఇంకా కొందరు ఈ ప్రక్రియను వేగవంతం చేయకపోవడాన్ని ప్రస్తావించారు. మండల నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు ఈ విషయంపై చొరవ తీసుకోవాలన్నారు. ఈనెల 15వ తేది నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని.. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేస్తున్నారన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని.. జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్ లో మనకు నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు.అర్హులైనప్రతిఒక్కరికీ ఓటు ఉండాలని.. అనర్హులకు తావు లేకుండా చూడాలన్నారు..

## అంగరంగా వైభవంగా ఎస్ఎస్ గుండ్లులో నాడప్రభు శ్రీ కెంపేగౌడ జయంతోత్సవ వేడుకలు

- విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ
- అతిథులుగా చైర్మన్ లక్ష్మీనారాయణ నాగరాజులు



**మడకశిర,జూన్ 27,మనంన్యూస్:**
మడకశిర నియోజకవర్గంలోని ఎస్.రాయపురం పంచాయతీ ఎస్ఎస్ గుండ్లులో శనివారం నాడ ప్రభు శ్రీ కెంపేగౌడ 517వ జయంతోత్సవ వేడుకలను అంగరంగా వైభవంగా ఘనంగా నిర్వహించారు. కెంపేగౌడ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు. గ్రామ మహిళలు కుంభ కళాశాలతో ఊరేగి శ్రీ కెంపే గౌడ చిత్రపటానికి భక్తి శ్రద్దలతో కుంభ కళాశాలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆతిథులుగా హాజరైన రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ, కుంచిటిగర సంఘం గౌరవ అధ్యక్షుడు దిన్నెహట్టి నాగరాజులు హాజరయ్యారు. వారికి స్థానిక కుంచిటివక్కలిగా సోదరులు ఘన స్వాగతం పలికారు.శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగాసన్మానించారు.అనంతరంఎస్ఎస్ గుండ్లు గ్రామానికి చెందిన కుంచిటిగవక్కలిగా సోదర సోదరిమణులు,యూత్స్ ఆధ్వర్యంలో నూతనంగా నాడ ప్రభు కెంపేగౌడ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు.పండుగా వాతావరణంలో నిర్వహించిన నాడప్రభు శ్రీ కెంపేగౌడ జయంతోత్సవ వేడుకల్లో భాగంగా విందు భోజనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ గుండ్లు కుంచిటి వక్కలిగా సోదరులు,మహిళలు, యూత్స్, నియోజకవర్గంలోని కుంచిటి వక్కలిగ సంఘం నాయకులు,అధిక సంఖ్యలో కుంచిటి వక్కలిగా సోదరసోదరి మణులు,యూత్స్ పాల్గొన్నారు.








## హిందువుల స్మశాన వాటికకు తీవ్ర ఇబ్బందులు...

- ఇబ్బందుల్లో హిందువులు..
- మాజీ సర్పంచ్ డిసి ఈశ్వరయ్య



**సోమందేపల్లి టౌన్ జూన్ 27 మనంన్యూస్ :** ప్రతి జీవికి జీవిత గమనంలో ఎత్తు ఫలాలు సహజం. మానవ పుట్టుక తర్వాత వారి ఆరోగ్య రీత్యా 70 80 90 మనిషి జీవించడం సాధారణం. కానీ శాశ్వత జీవన ప్రమాణం మాత్రం మరో భూమి ఏ. వేల సంవత్సరాలు మరుగుమిలో మనిషి మనగడ తర్వాత జీవితాన్ని ఏదో ఒక సందర్భంలో వదులుకోవాల్సి ఉంటుంది. అయితే పలు గ్రామాలలో మనిషికి శాశ్వత చిరునామా అయిన స్మశాన వాటిక విషయంలో పలు అవరోధాలు ఎదురవుతున్నాయి. శాశ్వత చిరునామా విషయంలో ప్రభుత్వాలు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. ఇందుకు ఉదాహరణ సోవ ంందేపల్లి హిందువుల స్మశాన వాటిక. గ్రామానికి సుదూరంగా దాదాపు మూడు కిలోమీటర్ల అనంతరం ఐదు ఎకరాల విస్తీర్ణంలో హిందువుల స్మశాన వాటిక ఉంది. అయితే రహదారి మార్గం సక్రమంగా లేక పిచ్చి మొక్కలు చెట్లు, పొదలు చుట్టుకోవడంతో రహదారి కనుమరుగైంది. ఈ సందర్భంలో సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గా రెండు పర్యాయాలు ఎన్నికైన డిసి ఈశ్వరయ్య అత్యంత వ్యయప్రయాసకాల గూర్చి స్మశాన వాటిక రహదారిని మరమ్మతులు చేపట్టి అక్కడ ఒక భవనం నిర్మించి, చేతి పంపు బోర్ను కూడా వేయించడం జరిగింది. అయితే కొన్నేళ్లుగా ప్రభుత్వాలు మారడంతో స్మశాన వాటిక రహదారి పూర్తిగా మూసుకుపోయింది శవాన్ని మోసకెల డానికి వీలు లేకుండా తయారైంది. ఈ విషయమై మాజీసర్పంచ్ డిసిఈశ్వరయ్య ఆవేదన వెలిబుచ్చుతూ స్మశాన వాటిక రహదారి స్థలం బాగు చేయాలని, అందరికీ వినియోగం లోకి రావాలని పేర్కొన్నారు. కనీసం శవాన్ని తీసుకొని పోవడానికి కూడా వీలు లేకుండా దారి తయారైందిఅన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై ఎంపిటిసి పూజారీశ్వరయ్య మాట్లాడుతూ స్మశాన వాటికకు వెళ్లడానికి దారి లేకపోవడం కడు శోచనీయమన్నారు. పుట్టిన ప్రతి జీవి మను గడ అనంతరం చిరస్థాయిగానిలిచిపోయే మరు భూమి విషయంలో అధికారులుశ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.



## రాయలసీమ ప్రాజెక్టుల సాధన కమిటీ కోఆర్డినేటర్‌గా ఎన్ఎస్ఆర్

**నార్పల జూన్ 27 మనంన్యూస్ :** వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డికి మరో కీలకమైన పదవి లభించింది. నార్పల సత్యనారాయణ రెడ్డి యొక్క ప్రాధాన్యం వైఎస్ఆర్సిపి అధిష్టానం గుర్తించి మరో కీలకమైన బాధ్యతలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పగించారు. రాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్ మరియు రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్ ఫోర్స్ కమిటీ కోఆర్డినేటర్గా నార్పల సత్య నారాయణ రెడ్డి నియమితులయ్యారు. నార్పల సత్యనారాయణ రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యం ఇవ్వడం పట్ల నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆయన వైఎస్సార్సీపీలో మరింత కీలకమైన స్థానాలకు ఎదగాలని నార్పల సత్యనారాయణ రెడ్డి అభిమానులు కోరుకుంటున్నారు.



# ఉప్పరపల్లిలో చెత్త నుండి సంపద

○ శుభ్రత స్వచ్ఛత సంపద సాధ్యమేనని నిరూపిస్తున్న ఉప్పర పల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి (కార్యదర్శి) వర్లశంకర్ ○ పంచాయతీ లో 15 రకాల మొక్కల పెంపకం

**అనంతపురం రూరల్ మండలం ఉప్పర పల్లి గ్రామ పంచాయతీలో ఘన వ్యర్థాల నిర్వహణ ద్వారా ఆదర్శంగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ సూచనలు మరియు అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజ నాయుడు ఆదేశాల మేరకు ఉప్పర పల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ పంచాయతీని పరిశుభ్రతతో పాటు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు.**









**అనంతపురం మనం కరస్పాండెంట్ కొత్తూరు లక్ష్మీనారాయణ జూన్ 27:** అనంతపురం రూరల్ మండలం ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ చెత్త నుండి సంపద సృష్టించి ఆదర్శంగా నిలుస్తున్నారు.గ్రామంలోని 1350 ఇళ్ల నుండి తడి–పొడి చెత్తను వేరుగా సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలిస్తున్నారు. తడి చెత్తను మొదట నాడెప్ పిట్స్‌లో పశువుల పేడతో కప్పి 2 నెలలు బాగా కుళ్ళిన తర్వాత వర్మీ తొట్టిలోకి మార్చి వానపాములు వదలి మరొక నెలలో వానపాముల ద్వారా నాణ్యమైన వర్మీ కంపోస్ట్‌ను తయారుచేస్తున్నారు. స్వచ్ఛరథంబిలి ద్వారా పొడి చెత్తను సేకరించి ప్రజలకు కావలసిన నిత్యవసర వస్తువులను అందిస్తూ, సేకరించిన పొడి చెత్తను రీసైకిల్ చేయుటకు తరలిస్తున్నారు. ప్రతి బుధవారం రోడ్డు పక్కల ఉన్న చెత్త దిబ్బలను లిబిస్వచ్ఛ పథంబిలి కార్యక్రమంలో భాగంగా తొలగిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామ పరిసరాలు శుభ్రంగా ఉండడమే కాకుండా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతోంది. ఇటు ప్రజలకు, అటు గ్రామ పంచాయతీకి లబ్ధి చేకూరుతోంది. మరొక ముందడుగు – స్వంత వనరులతో అభివృద్ధి:ముఖ్యమంత్రి పిలుపు మేరకు ప్రతి గ్రామ పంచాయతీ స్వంత వనరులతో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఉప్పర పల్లిలోని యస్ దబ్లు పి సి షెడ్‌లో వర్మీ



కంపోస్ట్ తయారీ, ఫలసాయం మొక్కల పెంపకం, ఆకుకూరలు, కాయగూరలను పెంచుతున్నారు. ఇటీవల వర్మీ విక్రయం ద్వారా గ్రామ పంచాయతీకి దాదాపు ₹10,000 ఆదాయం సమకూరింది. యస్ డబ్లి పి సి షెడ్‌లో 15 రకాల ఫలసాయం మొక్కలు నాటారు: పనస, అంజూర, జామ, సపోట, నేరేడు, మామిడి, వాటర్ ఆపిల్, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, బాదం, ఎర్రచందనం మొదలైనవి. బోర్ నీటి సౌకర్యం సమృద్ధిగా ఉంది. రాబోయే కాలంలో మరింత ఆదాయం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్ ఆధ్వర్యంలో జరుగుతోంది. చెత్తను వేరుచేసి పంచాయతీకి ఆదాయం చేకూర్చుటకు శ్రమిస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్ మరియు పంచాయతీ కార్మికుల సేవలు అభినందనీయం. చెత్తను తడి–పొడి చెత్తగా విభజించి ఇస్తున్న కుటుంబాలకు ధన్యవాదాలు. మిగిలిన వారు కూడా చెత్తను వేరుచేసి ఇచ్చి మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్ గ్రామ ప్రజలను కోరారు. ప్రతి నెలా నాణ్యమైన వర్మీ కంపోస్ట్‌ను తయారు చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ సేంద్రియ కంపోస్ట్‌ను గ్రామ ప్రజలకు, హార్టికల్చర్ రైతులకు విక్రయించడం మరియు ఈ కేంద్రంలో పండించిన ఆకు కూరలు, కాయగూరలను స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామనీ పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ తెలిపారు. ప్రస్తుతం దాదాపు 600 కిలోల వర్మీ అందు బాటులో ఉంది అని అన్నారు. ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ "చెత్త నుండి సంపద" నమూ నాతో రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలు సతుందని, ఈకార్యక్రమంవిజయవంతంగా నడిపించుటకు ఎప్పటి కప్పుడు సలహాలు, సూచనలు ఇస్తున్న జిల్లా పంచా యతీ వనరుల కేంద్రం సిబ్బందికి పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.






## ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం



**అనంతపురం, జూన్ 27 మనం న్యూస్ :** రాష్ట్రంలో ఏ వర్గానికి కష్టం వచ్చినా మొదటగా గుర్తుకు వచ్చేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని, బాధితులకు అండగా పోరాటం చేసేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో రైతుల ఆహ్వానం మేరకు రాజధాని రైతుల పొలాలను పరిశీలించేందుకు వెళ్లిన రైతులు, రైతు పరిరక్షణ కమిటీ నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందంపై టీడీపీ గూండాలు దాడి చేయడాన్ని ఖండిస్తూ శనివారం సాయంత్రం అనంతపురంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు తన రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ ముఖ్య మంత్రి వద్ద రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను తాకట్టు పెట్టారన్నారు. అదే తరహాలో తన ఆర్థిక లబ్ధి కోసం రాజధాని పేరుతో రైతుల భూములను లాక్కుంటున్నారని విమర్శించారు. గతంలోనే రాజధాని కోసం 30 వేల ఎకరాలు తీసుకున్నారని, ఇప్పుడు ల్యాండ్ పూలింగ్ పేరుతో మరో 50 వేల ఎకరాలను తీసుకుంటున్నారని తెలిపారు. భూము లు ఇవ్వని రైతులను బెదిరిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే రాజధాని ప్రాంతంలో ఉన్న కొండవీటి వాగు నుంచి రైతుల భూముల్లోకి నీటిని పంపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై బాధిత రైతులు అధికా రులనుసంప్రదించినాన్యాయంజరగడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే రాజధాని రైతులు వైఎస్ జగన్‌ను కలిస్తే మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలతో రాజధాని రైతు పరిరక్షణ కమిటీ వేశారన్నారు. రైతుల ఆహ్వానం మేరకు శనివారం పొలాలను పరిశీలిం చడానికి వెళ్లినా వారిపై టీడీపీ గూండాలు దాడులు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, ప్రజల పక్షాన ప్రశ్నించడం నేరమా?అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతలు క్షిణించాయని, రాష్ట్ర హోం మంత్రిని ప్రశ్నిస్తే ఎస్సీ కార్డును బయటకు తీస్తున్నారని విమర్శించారు. ఇటీవల దళిత యువకుడు పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సాయికృష్ణ అనే యువకుడి లాకప్ డెత్ గురించి తాము మాట్లాడితే వాళ్లు మాత్రం మేకప్ గురించి మాట్లాడి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా తాడిపత్రిలో ప్రజాస్వామ్యాన్ని కాపా డాలని కోరుతూ శాంతియుత నిరసన తెలిపితే తమపై కేసులు పెట్టారని తెలియజేశారు. ఇటీవల జేసీ ప్రభాకర్‌రెడ్డి రెచ్చగొడుతూ తాడిపత్రిలోని పోలీస్‌స్టేషన్ వద్దే స్నానం చేస్తే కనీసం కేసు పెట్టలేదన్నారు. మా పార్టీ జిల్లా అధ్యక్షుడిని నీయమ్మ..నా కొడకల్లారా అంటున్నా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పోలీసులతో ఏదైనా చేయచ్చని అనుకోవద్దని, ఈ రోజు విర్రవీగితే భవిష్యత్‌లో మూల్యం చెల్లించు కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనునిత్యం పోరా టం చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖ లందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మణికంఠ, నగర ఉపాధ్యక్షుడు వినీత్, రమేష్, ఉదయ్, నాయకులు హరి, అబ్బాస్, మైను, మసూద్, కోడూరు రాము, సుబ్బారావు, బోయ హర్ష, గుజ్జల శివయ్య, రోహిత్, విష్ణు, సాయికుమార్, సాకే కుమార్, హిమకర్ సాయి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

- ఉండవల్లిలో రైతు పరిరక్షణ కమిటీ నేతలపై దాడులు దుర్మార్గం
- అనంతపురంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన
- కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు
- మేం లాకప్ అంటే వాళ్లు మేకప్ అంటున్నారు..!
- తాడిపత్రిలో శాంతియుత నిరసన తెలుపుతామంటే మాపై కేసులా?
- నీయమ్మ..నా కొడకల్లారా అంటున్న జేసీ ప్రభాకర్‌రెడ్డిపై చర్యలుండవా?
- అధికారం ఉందని విర్రవీగితే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోకతప్పదు
- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు

## హెచ్. ఎస్.టీకాతో పశువుల మరణాలు తగ్గించవచ్చు

డాక్టర్ ప్రేమ్ చంద్ కుమార్



**గార్లదిన్నె జూన్ 27 మనంన్యూస్ :** హెచ్ ఎస్ టీకా వేయడంతో పశువుల మరణాలను తగ్గించవచ్చని అనంతపురం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్ కుమార్ గార్లదిన్నె పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ లు తెలిపారు. శనివారం గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో జిల్లా పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో గేదె పశువులకు హెచ్ ఎస్ టీకాలువేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎస్ టీకా వేయడం ద్వారా హిమ్మో రాజిక్, సెప్టిసిమియా వ్యాధులను నివారించవచ్చునని, టీకాను గేదె జాతి పశువులు అయినా దూడలకు, తరుపులకు మరియు గేదెలకు వేస్తారని,ఈ టీకావేసుకోవడం వలన గేదజాతిపశువులలో మరణాలు తగ్గుతాయన్నారు. ఈకార్యక్రమంలో డివిజనల్ అధికారి డాక్టర్ రమేష్ రెడ్డి, పశుసం వర్ధక సహాయకుడు భరత్, రజాక్, స్వరూప మరియు రైతులు పాల్గొన్నారు.



# జిల్లాలో 95.42 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశాం

- 19,45,108 మందికి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేత
- మధ్యాహ్నం వరకు 1,89,948 మంది ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకున్నాం
- ప్రెస్ మీట్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- ఆదివారం డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది ద్వారా ప్రతి ఇంటింటికీ వెళ్లి ఎస్.ఐ.ఆర్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అవగాహన కల్పించేందుకు చర్యలు
- అర్బన్, సెమీ-అర్బన్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 27 మనం న్యూస్ :** జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఇప్పటివరకు 95.42 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై డిఆర్ఓ ఏ.మలోలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా 15.06.2026 నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరుగుతోందని, జిల్లాలో 2,226 పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 20,38,527 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 19,45,108 మందికి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం జరిగిందని, ఈరోజు మధ్యాహ్నం వరకు 1,89,948 మంది ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకున్నామని, 9.32 శాతం ఎలిమినేషన్ ఫారాలు డిజిటైజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ప్రారంభమై దాదాపు 12 రోజులు అవుతోందని, ఈ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ చట్టబద్ధంగా ప్రారంభం కావడానికి ముందే, పాత 2002 ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి పనులను వేగవంతం చేయడం కోసం ఒక మ్యాపింగ్ ఎక్సర్‌సైజ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న ఓటర్ల అందరి ఇంటింటికి వెళ్లడం, ప్రతి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నామని, పూరించిన ఫారాలను తిరిగి సేకరించి వాటిని డిజిటలైజ్ చేయడం జరుగుతోందని, ఈ ప్రక్రియ ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతోందన్నారు. బి.ఎల్.ఓల ద్వారా ఈ సేకరణ ప్రక్రియ విజయవంతంగా సాగుతోందని, ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీలో జిల్లా యావరేజ్ (సగటు) 95 శాతంతో చాలా బాగున్నప్పటికీ, కొన్ని పోలింగ్ స్టేషన్లలో మాత్రం ఇంకా వెనుకబడి ఉన్నామని, 20 శాతం - 40 శాతం మధ్య నమోదు ఉన్న పోలింగ్ స్టేషన్లు దాదాపు 9 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 40 శాతం - 60 శాతం మధ్య నమోదు ఉన్నవి 13 పోలింగ్ స్టేషన్లు ఉన్నయని, 60 శాతం - 80 శాతం మధ్య నమోదు ఉన్నవి 59 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, 80 శాతం - 90 శాతం మధ్య నమోదు ఉన్న పోలింగ్ స్టేషన్లు 268 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రధానంగా అర్బన్ మరియు సెమీ-అర్బన్ (పట్టణానికి అనుకుని ఉన్న) ప్రాంతాలలోనే వెనుకబడి ఉన్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ఒకరిని అడిగితే మరొకరి వివరాలు, వారు ఎక్కడికి వెళ్లారు అనేది సులభంగా తెలిసిపోతుందని, కానీ పట్టణ ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలసలు, సొంత ఇల్లు సెమీ-అర్బన్‌లో ఉండి, ఉద్యోగ రీత్యా వేరే ప్రాంతాల్లో ఉంటూ ఓటు ఇక్కడే ఉంచుకోవాలనుకోవడం, అద్దె ఇళ్లు తరచూ మారడం వంటి కారణాల వల్ల ఓటర్లను గుర్తించడం కష్టంగా మారిందన్నారు. ఈరోజు కలెక్టరేట్‌లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, గత మూడు వారాలుగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిరంతరం జరుగతున్నాయని, ఈ ప్రక్రియను ఎలా మెరుగుపరచాలి, అందరికీ ఎన్యుమరేషన్ ఫారాలను ఎలా అందేలా చూడాలనే దానిపై వారితో చర్చించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. దీనిలో భాగంగా రాబోయే 2 నుండి 3 రోజుల పాటు జిల్లాలో అత్యంత ముమ్మరంగా కొన్ని కార్యక్రమాలను చేపట్టబోతున్నామని, సాధారణంగా ఆదివారం నాడు ఎక్కువ మంది ప్రజలు ఇళ్లలోనే ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి, రేపు (ఆదివారం) ఒక ప్రత్యేక కార్యక్రమంగా దీనిని చేపడు తున్నామన్నారు. రేపు మెప్మా మరియు డి.ఆర్.డి.ఎ సభ్యుల ద్వారా ఏ.పి.ఎంలు, సి.సిలు, యానిమేటర్లు, వి.ఓ.ఏలందరూ ఇంటింటికీ వెళ్తారని, ప్రతి ఇంటికీ వెళ్లి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ గురించి, దాని ప్రాముఖ్యత గురించి వివరిస్తారని, వారు ఈ.ఎఫ్ ఫారాలు తీసుకున్నారా లేదా, తీసుకుంటే వాటిని పూర్తి చేసి వెనక్కి ఇచ్చారా లేదా అనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, దీన్ని ఒక ప్రత్యేక డ్రైవ్ గా చేపడుతున్నామన్నారు. ముఖ్యం గా అర్బన్ ప్రాంతాల్లో మెప్మా మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలపై డి.ఆర్.డి.ఏ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతు న్నామన్నారు. పోలింగ్ స్టేషన్ల జాబితానుఇప్పటికే మెప్మా మరియుడి.ఆర్.డి.ఏ సిబ్బందికి అందించడం జరిగిందని, సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడి, వీలైనంత వరకు ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకునేలా చూడాలని, తీసుకున్న ఫామ్‌లను రాబోయే 4-5 రోజుల్లో పూర్తి చేసి తిరిగి ఇవ్వాలన్నారు. ఒకవేళ ఓటరు వద్ద ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకోలేని పరిస్థితి ఉంటే, సంబంధిత బి.ఎల్.ఓ పేరు, ఫోన్ నంబరు ఓటర్లకు అందజేసి వారిద్దరూ మాట్లాడుకునేలా చేయాలని, ఓటర్ ఐడీ కార్డు ద్వారా పోలింగ్



స్టేషన్ నంబర్ తెలుసుకుని, అక్కడికక్కడే బి.ఎల్.ఓతో మాట్లాడించి సమస్యను పరిష్కరించాల న్నారు. ఓటర్ ఐడీ కార్డు లేకుండా కేవలం నంబర్ మాత్రమే ఉంటే, సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్‌లో చెక్ చేసి ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలోకి వస్తారో ఓటరుకు తెలి యజేస్తారన్నారు. అవగాహన పెంచడం ద్వారా మాత్రమే ఓటర్ల నమోదు సంఖ్యను మరింత పెంచడానికి అవకాశం ఉంటుందని, పోలింగ్ స్టేషన్ పరిధి దాటి బయట నివసిస్తున్న వారు లేదా వలస వెళ్లిన వారిని కూడా గుర్తిం చేందుకు ఈ ప్రక్రియ దోహదపడు తుంద న్నారు. ప్రస్తుతంపల్స్ పోలియో క్యాంపెయిన్ జరుగు తుండటంతో వెంటనే అంగన్వాడి, ఆశ వర్కర్ల సిబ్బందిని ఉపయోగి ంచుకోలేమని, ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత వారి సేవలను వినియోగిస్తామన్నారు. పల్స్ పోలియో ముగిసిన తర్వాత, అంగన్వాడి, ఆశ వర్కర్లు బి.ఎల్.ఓలతో సమన్వయం చేసుకొని కనీసం వారం రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించడానికి జూలై 14 వరకు సమయం ఉన్నప్పటికీ, చివరి నిమిషంలో సర్వర్లపై ఒత్తిడి పడకుండా ఉండటానికి, ఫామ్ అందిన 3-4 రోజుల్లోనే పూర్తి చేసి తిరిగి ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 95 శాతం మంది ఈ ఫామ్‌లను తీసుకున్నారని, ఫామ్‌లో కేవలం నిజమైన వివరాలు మాత్రమే రాయాలని, కింద ఇచ్చే డిక్లరేషన్‌లో "పైన పేర్కొన్న వివరాలన్నీ నిజమైనవి" అని సంతకం చేయాల్సి ఉంటుందని, ఎవరూ కూడా రెండు లేదా మూడు చోట్ల ఓట్లు పొందడానికి ప్రయత్నించకూడదన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఎక్కువ మంది బి ఎల్ ఓ లను నియమించుకుని గృహ సందర్శనలో బిఎల్ఓలకు సహకారం అందించాలని అన్నారు. ఒకే వ్యక్తి రెండు లేదా మూడు ఓట్లు పొందేలా డిక్లరేషన్ ఇచ్చి, ఎన్యుమరేషన్ ఫారాలు సేకరిస్తే అది ఎన్నికల నిబంధనల ఉల్లంఘన అవుతుందని, అలా చేస్తే క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఓటర్లు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి మారినప్పుడు కొత్త చోట పేరు నమోదు చేసుకునే సమయంలో పాత ఓటును తొలగించడం మర్చిపోతుంటారని, షిఫ్ట్ అయిన చోట ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి ఇవ్వకపోతే ఇబ్బంది ఉండదని, పాతది ఆటోమేటిక్‌గా డిలీట్ అవుతుందన్నారు. తెలిసి కూడా ఒకే వ్యక్తి రెండు, మూడు ఈ.ఎఫ్ ఫారాలు ఇవ్వకూడదన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకోవడం మరియు వాటిని పూర్తి చేసి తిరిగి ఇవ్వడం చాలా ముఖ్యమని, జిల్లాలో ఉన్న ఓటర్లు ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. చివరి నిమిషంలో రద్దీ లేకుండా ఉండటానికి జులై 14 లోపే ఈ ఫారాలను అందజేయాలన్నారు. చట్టప్రకారం మరియు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఈ ఫారాలను సేకరించే పూర్తి బాధ్యత కేవలం బి.ఎల్.ఓలదేనన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన బి.ఎల్.ఎలు రోజుకు 50 ఫారాల వరకు సేకరించి బి.ఎల్.ఓలకు ఇవ్వవచ్చని, అయితే, ఆ ఫారాలను కేవలం బి.ఎల్.ఓలకే అందజేయాలన్నారు. బి.ఎల్.ఓలకు సహాయం చేయడానికి ఇతర సిబ్బందిని నియమించినప్పటికీ, తుది బాధ్యత మాత్రం బి.ఎల్.ఓలదే ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల హెచ్ఓడిలు వారి పరిధిలోని కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని చెప్పామని, హెల్ప్ డెస్క్ ల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకోవడం మరియు వాటిని పూర్తి చేసి తిరిగి ఇవ్వడంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం :అంతకు ముందు శనివారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసాం, ఎన్ని తిరిగి తీసుకున్నాం, అన్ని వివరాలు తెలియజేసారు. ఎస్ఐఆర్‌ప్రక్రియనుపారదర్శకంగా చేపట్టేందుకురాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఏలను ఎక్కువ మందినినియమించాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుసహకరించాలనికోరారు. ఈసమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ





**అనంతపురం జూన్ 27 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలో శనివారం జరిగిన పలు వివాహవేడుకల్లోఅనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మి నారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీ ర్వదించడం జరిగింది. నూతన దంపతులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి వైవాహిక జీవితం ప్రేమ, ఆనందం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో నిండి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.



## భారతీయ కళలను నేటి విద్యార్థులకు యువతకు నేర్పించాలి : ఎంపీ అంబిక





**అనంతపురం జూన్ 27 మనం న్యూస్ :** భారతీయ కళలను నేటి విద్యార్థులకు, యువతకు నేర్పించాలని, అనంతపురం జిల్లా భారతీయ కళలను గౌరవిస్తూ ఎంతోమంది కళాకారులను తయారు చేసిందని అనంతపురం పార్లమెంటు సభ్యుడాంబిక లక్ష్మీనారాయణకొనియాడారు. శనివారం అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్తు ఆవరణంలో నటరాజ నృత్య కళానిలయం గురువు అనిత ఆధ్వర్యంలో పిల్లల చేత నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజర య్యాడు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక మాట్లాడుతూ అనంతపురంలో నటరాజ నృత్య కళానిలయం భారతీయ కళలను విద్యార్థులకు 45 రోజులు నేర్పించి, సర్టిఫికెట్ లను అందజేసి పిల్లల్లో మంచి సంస్కృతిని నేర్పించడంలో సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి దోహద పడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గురువు అనితను అభినందిం చాడు. తల్లిదండ్రులు తమపిల్లలను విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలు, నృత్యాలు, మంచిఅలవాటులనునేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగాతెలియ జేశారు. రైల్వే స్టేషన్‌కమిటీ మెంబర్‌సత్యరామ్ , బిజెపి లలిత్ కుమార్, సాయి, సురేష్ తల్లిదండ్రులు, విద్యార్థులు యాంకర్ రమేష్ పాల్గొన్నారు.







# పేరూరు అన్ని దేవాలయాలకు ఏడాది పొడవునా అవసరమయ్యే పూజ సామగ్రి అందజేత

**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 27 మనం న్యూస్:** ధూపదీప నైవేద్య సామాగ్రిని పూజారులకు అందజేసిన టీడీపీ నేత డీఎన్ మూర్తి కాంచనగంగ దంపతులు దైవకార్యాల్లో భాగస్వాములవ్వడం భక్తితో కూడిన గొప్ప బాధ్యత అని టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి డీఎన్ మూర్తి పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం, పేరూరు గ్రామంలోని దేవాలయాల్లో నిత్య పూజా కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా సాగాలనే సంకల్పంతో, ఆయన తన సతీమణి కాంచన గంగ తో కలిసి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పేరూరు గ్రామంలోని అన్ని



దేవాలయాలకు ఏడాది పొడవునా అవసరమయ్యే ధూప, దీప, నైవేద్యాలకు కావలసిన నిత్యావసర సామాగ్రిని వారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ పూజారులను ప్రత్యేకంగా పిలిపించి, భక్తిపూర్వకంగా ఈ సామగ్రిని వారికి అప్పగించారు. సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో సందర్భంగా డీఎన్ మూర్తి కాంచన గంగా దంపతులు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు మూలస్థానాలు దేవాలయాలు. నిత్యం జరిగే పూజా కార్యక్రమాలు, ధూపదీప నైవేద్యాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ చిన్న సహాయం చేస్తున్నాము. గ్రామ దేవతలు చల్లగా చూడాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు.
సంవత్సరం పొడవునా సరిపడా సామాగ్రిని ముందే అందించడం ద్వారా పూజారులకు కూడా పూజా కార్యక్రమాలు నిర్వహించడం సులభతరమవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో సామాజిక సేవలతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అండగా ఉంటున్న డీఎన్ మూర్తి దంపతులపై గ్రామస్తులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పూజారులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థి నాయకుల సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలి: పీడీఎస్‌యూ

**గుత్తి , జూన్ 27 ( మనం న్యూస్ ):** కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీలో విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడిన విద్యార్థి నాయకులపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం గుంతకల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కళ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్ మాట్లాడుతూ, విద్యార్థుల హక్కులు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, మెరుగైన విద్యా వాతావరణం కోసం ఉద్యమించడం ప్రజాస్వామ్య సమాజంలో సహజమైన అంశమని అన్నారు. విద్యార్థి నాయకులపై క్రమశిక్షణా చర్యల పేరుతో సస్పెన్షన్ విధించడం ద్వారా ఉద్యమాలను అణచివేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించే దిశగా యూనివర్సిటీ యాజమాన్యం ముందుకు రావాలని కోరారు. విద్యార్థి నాయకులపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఉపసంహరించుకుని




వారికి న్యాయం చేయాలని, విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి. రాజేష్, పట్టణ నాయకులు సాయి, అరవింద్, ప్రభాస్, నూర్, బాబా, చింటూ, సుభాష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నేతలకు బాధ్యతలు అందజేత ... ఎల్ఆర్‌జీ కళాశాలలో ప్రమాణ స్వీకారం

హిందూపురం (మనం న్యూస్) జూన్ 27: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఎల్ ఆర్ జి నాయుడు జూనియర్ కళాశాలలో ఎంతో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమం జూనియర్ కళాశాల ఆడిటోరియం ప్రాంగణంలో జరిగింది, విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేశారు. నాయకత్వ లక్షణాలు చిన్నతనంలోనే అలవర్చుకుంటే భవిష్యత్‌లో గొప్ప నాయకులుగా ఎదగగలరని విశ్వాసంతో జూనియర్ కళాశాలలో నిర్వహించిన నాయకత్వ బాధ్యతలను అప్పగించే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బ్రహ్మచారి అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రత్యేకంగా హాజరైన ఆరివీ ప్రో అకాడమీ, బెంగళూరు డైరెక్టర్ అర్జున్ భరద్వాజ్ మాట్లాడుతూ విద్యార్థులలో బాధ్యత భావన, నైతిక విలువలు, సమ్మతి నైపుణ్యాలు చిన్న వయసులోనే పెంపొందించుకోవాలి అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాయకత్వ బాధ్యతలకు ఎన్నికైన విద్యార్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రతిజ్ఞా విధానంలో భాగంగా కొత్త స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తామంటూ ప్రమాణస్వీకారం గావించారు. విద్యార్థులలో ఆత్మనిర్భరత, సామూహిక కార్యనిర్వాహక నైపుణ్యాలు వికాసం సాధించేందుకు కళాశాల ఆధరణ




కల్పిస్తోంది అని ఆర్జున్ భరద్వాజ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్‌జీ విద్యాసంస్థల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ్మూర్తి, సెక్రటరీ శ్రీ బాలసుందరం, అకాడమీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, ఏవో సంజీవ రెడ్డి, ఎల్ఆర్‌జీ సీనియర్ సెకండరీ ప్రిన్సిపల్ భారతి, విద్యాలయ ప్రిన్సిపల్ సుధా, అర్జున్,వరదరాజు పాల్గొని విద్యార్థులకు ఆశీస్సులను అందించారు. అంతేగాక, అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొనడం విశేషం. విద్యార్థి నాయకులుగా ఎన్నుకోబడ్డ వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేస్తామని ప్రిన్సిపల్ డాక్టర్ బ్రహ్మచారి ప్రకటించారు.


# అంగన్వాడి కేంద్రం తనిఖీ

**నల్లచెరువు జూన్ 27 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని నల్లచెరువు 3 అంగన్వాడి కేంద్రాన్ని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మెనూ తప్పకుండా పాటించాలని



సూచించారు. చిన్నపిల్లలకు ప్రభుత్వం మెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలన్నారు. ప్రతి అంగనవాడి కేంద్రాలకి మౌలిక వసతులు కల్పించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. అంగన్వాడి కేంద్రానికి ప్రహరీ గోడ కల్పించాలని ఉపాధ్యాయులు ఫాతిమా ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిహారిక, సూపర్వైజర్ జయంతి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.





# పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం... చిలమత్తూరి వెంకటేష్‌కు అరుదైన గౌరవం

– పార్టీ నమ్మకాన్ని నిలబెడతా.... చిలమత్తూరి వెంకటేష్

**గోరంట్ల, జూన్ 27 మనం న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం గోరంట్ల మండలం ఎముకల గుట్టపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు చిలమత్తూరి వెంకటేష్‌కు అరుదైన గౌరవంగా నిలిచింది. మంగళగిరిలోని సి కన్వెన్షన్ హాల్‌లో జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ పరిశీలకులు, సభ్యులతో పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి, హిందూపురం పార్లమెంట్ సమాచార అబ్జర్వర్ కమిటీ సభ్యుడైన చిలమత్తూరి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన పవన్ కళ్యాణ్, వెంకటేష్‌కు ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ, హిందూపురం పార్లమెంట్ పరిధిలో చేపట్టనున్న సమాచార సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, జనసేన అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం తన జీవితంలో మరపురాని సందర్భంగా భావిస్తున్నానని చిలమత్తూరి వెంకటేష్ ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**అమడగూరు జూన్ 27 మనం న్యూస్ :** మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ సందర్భంగా పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించారు. “రెండు చుక్కలు – జీవితాంతం రక్షణ”, “నిండు జీవితానికి రెండు చుక్కలు “, “5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి” వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన్ కుమార్ గారు మాట్లాడుతూ, 0--5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, గతంలో చుక్కలు వేసినా కూడా ప్రభుత్వం నిర్వహించే ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో మరోసారి వేయించడం అవసరమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు సమీపంలోని పోలియో బూత్‌ను సందర్శించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చందన్ కుమార్, సూపర్వైజర్ ఇర్ఫాన్ భాషా, సిహెచ్ఓ / ఎంఎల్ హెచ్ పి లు , హెల్త్ అసిస్టెంట్ లు , ఏఎన్ఎం లు మరియు ఆశా లు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం... బాలికల సాధికారతే భవిష్యత్‌కు బాట

– ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత

**కొత్తచెరువు, జూన్ 27మనం న్యూస్ :**బాల్య వివాహాల నిర్మూలనతోనే ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీ ప్రమీల ఆదేశాల మేరకు పుట్టపర్తి ప్రాజెక్టు పరిధిలోని కొత్తచెరువు మండలం తలమర్ల ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత ఆధ్వర్యంలో ‘భేటీ బచావో -- భేటీ పడావో’ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ఆడపిల్లలు ఆత్మవిశ్వాసం, మనోధైర్యంతో ముందుకు సాగుతూ విద్య, ఉద్యోగం, క్రీడలు తదితర అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. అలాగే మిషన్ శక్తి, సఖి కేంద్రం, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలు, మంచి స్పర్శ--చెడు స్పర్శపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ సిబ్బంది శివలత, తలమర్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 27:** మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ(జిల్లా బాలల సంరక్షణ విభాగం) వారి సూచనల మేరకు హిందూపురంలో నడుపబడుతున్న బాలసదనములోయువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో శనివారం అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై పడే తీవ్రమైన ప్రభావాల గురించి వివరిస్తూ, మాదకద్రవ్యాల అలవాటు ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, చదువు, ఉపాధి, కుటుంబ బంధాలు, భవిష్యత్తును నాశనం చేస్తుందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవ వంటి సానుకూల కార్యకలాపాల వైపు అడుగులు వేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా కృషి చేయాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించగలమని వక్తలు బాలసదనం ఇంచార్జ్ కె. నాగజ్యోతి తెలిపారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ డ్రగ్స్‌కు నో చెప్పి -- ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవితానికి అవును చెప్పాలి అని డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అంటు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బాలసదనం నిర్వాహకులు కె. నాగజ్యోతి, అకౌంటెంట్ లక్ష్మి నరసమ్మ, హెల్పర్ సుజాత, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులు విజయ, ఎడ్యుకేటర్ సుమయ బేగం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పండించిన రాగులను ప్రభుత్వం ప్రతి రైతు నుండి కొనుగోలు చేయాలి

**– ఈ నెల 30 వ తేదీ గడువును మరో నెల రోజులు పెంచాలి.**



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 27:** రాష్ట్రవ్యాప్తంగా కర్షకులు ఈ ఏడాది రాగి పంటను విస్తారముగా పండించారు. అంతేకాక దిగుబడులు కూడా ఆశాజనకంగా వచ్చాయి. అంతేకాక రైతుల దగ్గర నుండి కొనుగోలు చేస్తున్న రాగి ధాన్యాన్ని క్వింటాలకు రూ.4866 లు ధరతో కొనుగోలు చేయడంతో రైతన్నలకు గిట్టుబాటు ధర రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5000 టన్నులు రాగి పంట దిగుబడులు వచ్చాయని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. అందులో సర్కారు 23,000 టన్నుల రాగులు కొనుగోలకు అనుమతులు లభించినట్లు సమాచారం. ఇప్పటివరకు 20,000 టన్నులు వరకు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఇక హిందూపురం డివిజన్ వ్యాప్తంగా హిందూపురం మండలంలో 400 టన్నులు, లేపాక్షిలో 350 టన్నులు, చిలమత్తూరులో 200 టన్నులు, పరిగిలో 400 టన్నులు క్రాప్ బుకింగ్ చేసిన రైతుల నుండి రాగులు కొనుగోలు చేసినట్లు వ్యవసాయ శాఖ ఏడి కృష్ణ శనివారం పేర్కొన్నారు. ఈనెల 30 వరకు సంచులు అందుబాటులో ఉన్న రైతుల నుండి రాగులు కొనుగోలు చేస్తున్నట్లుకిరికెర సిఈఓ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 30 వ తేదీ తుది గడువును మరో నెల రోజులు గడువును పెంచాలని డివిజనల్ వ్యాప్తంగా రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## వేలాది అభిమానుల సమక్షంలో ఘనంగా బి. నవీన్ నిచ్చల్ జన్మదిన వేడుకలు





**– పదవి కాదు.. ప్రజాసేవే నా లక్ష్యం : నవీన్ నిచ్చల్**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 27:** హిందూపురం నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకుడు, ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బి. నవీన్ నిచ్చల్ జన్మదిన వేడుకలు శనివారం హిందూపురంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిమంది అభిమానులు, అనుచరులు తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నవీన్ నిచ్చల్ మిత్రమండలి ఆధ్వర్యంలో తొలుత హిందూపురం వాల్మీకి సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నవీన్ నిచ్చల్‌కు అభిమానులు పూల బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి హిందూపురంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వేలాదిమంది అభిమానులు పాల్గొన్నారు. హిందూపురం పట్టణం, రూరల్, చిలమత్తూరు, లేపాక్షి మండలాలతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి అభిమానులు తరలివచ్చి పూల బొకేలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ, నవీన్ నిచ్చల్ పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఏమాత్రం తగ్గలేదని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండటం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు తనవంతు సహాయం అందించడం, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విరాళాలు అందించడం ఆయన సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు. అనంతరం నవీన్ నిచ్చల్ మాట్లాడుతూ, "ప్రజాసేవ చేయడానికి పదవి కొలమానం కాదు. సమస్య తెలిసిన వెంటనే దాన్ని పరిష్కరించాలనే సంకల్పం ఉంటే చాలు. ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు నవీన్ నిచ్చల్ మిత్రమండలి ఆధ్వర్యంలో తాగునీరు, భోజన సదుపాయాలు కల్పించారు. ఈ వేడుకల్లో మిత్రమండలి సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి వచ్చిన వేలాది మంది పాల్గొన్నారు.



## పోలియోపై విజయం శాశ్వతం కావాలంటే ప్రతి చిన్నారికి రెండు చుక్కలు తప్పనిసరి

**– పల్స్ పోలియోపై వైద్యాధికారిణి డాక్టర్ అలేఖ్యతో మనంన్యూస్ ప్రత్యేక కథనం**




**నల్లచెరువు, జూన్ 27 మనంన్యూస్ :** ప్రపంచాన్ని ఒకప్పుడు భయాందోళనలకు గురిచేసిన పోలియో వ్యాధిని నియంత్రించ డంలో భారత్ చరిత్రాత్మక విజయం సాధించినప్పటికీ,ఆ విజ యాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు పల్స్ పోలియో కార్యక్ర మాలు అత్యంత అవసరమని మండల వైద్యాధికారిణి డాక్టర్ అలేఖ్య అన్నారు. నేడు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్ర మం నేపథ్యంలో పోలియో నియంత్రణ చర్యలు, పోలియో ఆవశ్యకత వంటి విషయాలపై మనం న్యూస్ దినపత్రికకు ప్రత్యేక కథనం అందించారు.

**పోలియో అంటే ఏమిటి..?**

పోలియో అనేది వైరస్ ద్వారా వ్యాపించే అంటువ్యాధని ఇది ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.వైరస్ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి చేతులు, కాళ్లు చచ్చుబడే పరిస్థితికి దారితీస్తుందని తెలిపారు.కొన్నిసార్లు జీవితాంతం వైకల్యానికి కారణమవుతుందని పేర్కొన్నారు.
తీవ్రమైన సందర్భాల్లో ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉందని వివరించారు.

**పల్స్ పోలియో కార్యక్రమం ఎందుకు నిర్వహిస్తున్నారు..?**

భారతదేశం 2014లో పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందిందని అయినప్పటికీ ఇతర దేశాల నుంచి వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదన్నారు. అందుకే దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చిన్నారులకు అదనపు రక్షణ కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. పిల్లలకు గతంలో పోలియో చుక్కలు వేసినా, పల్స్ పోలియో రోజున మళ్లీ వేయించడం తప్పనిసరని ప్రతి డోస్ వైరస్‌పై రోగనిరోధక శక్తిని మరింత పెంచుతుందని ఆమె పేర్కొన్నారు.

**మండలంలో ప్రత్యేక ఏర్పాట్లు..**

నల్లచెరువు మండలంలోని అన్ని గ్రామాలు, పంచాయతీలు, కాలనీలు, తండాలు, దూర ప్రాంతాల్లో కూడా పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు డాక్టర్ అలేఖ్య తెలిపారు.పోలియో బూత్‌లు ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు.బూత్‌లకు రాని చిన్నారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించే చర్యలు చేపడతామని వెల్లడించారు.

**తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం..**

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని ఆమె అన్నారు.పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే టీకాలు, పోలియో చుక్కలు క్రమం తప్పకుండా వేయించాలని సూచించారు.చిన్న నిర్లక్ష్యం కూడా భవిష్యత్తులో పెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని అందుకే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారిని పోలియో బూత్‌కు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

**పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత..**

పోలియో నిర్మూలన అనేది కేవలం వైద్యశాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ అలేఖ్య పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, యువత అందరూ అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు.

**ప్రతి చిన్నారికి చుక్కలు వేయించండి..**

ఒక్క చిన్నారి కూడా మిగలకుండా పోలియో చుక్కలు వేయించడం ద్వారా మాత్రమే పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కాపాడుకోగలమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అందరూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## అమ్మాయిలు అబలలు కాదు... అన్ని రంగాల్లో రాణించే సబలలు

**– ఐసీడీఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత**

– గూనిపల్లి లో భేటీ బచావో -- భేటీ పడావోపై అవగాహన కార్యక్రమం

**బుక్కపట్నం, జూన్ 27మనం న్యూస్ :** అమ్మాయిలు అబలలు కాదని, ఆత్మవిశ్వాసం, మనోధైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు సాగి సబలలుగా నిలవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీ ప్రమీల ఆదేశాల మేరకు పుట్టపర్తి ప్రాజెక్టు పరిధిలోని బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత ఆధ్వర్యంలో "భేటీ బచావో -- భేటీ పడావో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు విద్య, ఉపాధి, క్రీడలు, సాంకేతికత తదితర అన్ని రంగాల్లో రాణించాలని, తాము అబలలు కాదని తమ ప్రతిభతో నిరూపించుకోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మిషన్ శక్తి, సఖి కేంద్రం, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలు, మంచి స్పర్శ--చెడు స్పర్శ గురించి వివరించారు.
అలాగే అంగన్వాడీ సేవలు, కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ప్రీ-స్కూల్ విద్య, ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన ఐవీఆర్ కాల్స్ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాముదుర్తి సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు, గూనిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అమర జవాన్ మురళీ నాయక్‌కు దేశం ఘన నివాళి



**– ఆపరేషన్ సిందూర్' అమరవీరుడికి కేంద్ర ప్రభుత్వ గౌరవం**
**– దేశం గుండెల్లో చిరస్థాయిగా...ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకంలో శాశ్వతంగా నిలిచిన మురళీ నాయక్ పేరు**
**– మాతృభూమి కోసం ప్రాణత్యాగం... చరిత్రలో చిరస్థానం సంపాదించిన మురళీ నాయక్**



**గోరంట్ల జూన్ 27 మనం న్యూస్ : మురళినాయక్‌కు** అ్యన్నత గౌరవాన్ని అందించింది. ఆపరేషన్ సిందూర్'లో పాకిస్తాన్‌తో జరిగిన ఎదురుకాల్పుల్లో వీరమరణం పొందిన ఆయన పేరును ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్‌లో శాశ్వతంగా చెక్కడంతో పాటు, నేషనల్ వార్ మెమోరియల్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా కేంద్ర ప్రభుత్వం పొందుపరిచింది.

ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భారత సైన్యానికి చెందిన ఉన్నతాధికారులు అమర జవాన్లకు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కొత్తగా అమరవీరుల జాబితాలో చేర్చిన సైనికుల పేర్లను స్మారక శిలాఫలకాలపై అధికారికంగా ఆవిష్కరించారు. అందులో 851 లైట్ రెజిమెంట్‌కు చెందిన అగ్నివీర్ మురళీ నాయక్ పేరు కూడా శాశ్వతంగా చెక్కబడింది.

ఈ కార్యక్రమంలో అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు సమర్పించి దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు ఘనంగా నివాళులర్పించారు.

కల్లితండా గ్రామానికి చెందిన మురళీ నాయక్ పేరు జాతీయ యుద్ధ స్మారకంలో చిరస్థాయిగా నిలవడం జిల్లావాసులకు గర్వకారణమైంది. మాతృభూమి కోసం తన ప్రాణాలను అర్పించిన ఈ యువ జవాన్ త్యాగం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రజలు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు గోరంట్ల మండల ప్రజలు, మురళి నాయక్ బంధుమిత్రులు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా అగ్నివీర్ వీర జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రులు

శ్రీరామ్ నాయక్ జ్యోతిబాయి మాట్లాడుతూ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే దేశ సేవ చేయాలనే సంకల్పంతో పెరిగిన తమ కుమారుడు దేశం కోసం ప్రాణత్యాగం చేసి జాతీయ జెండా కప్పించుకుని రావాలని చెప్పేవాడని భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. మాతృభూమి రక్షణ కోసం ఆపరేషన్ సిందూర్ లో పాకిస్తాన్‌తో జరిగిన ఎదురుకాల్పుల్లోవీరమరణం పొందిన అగ్ని వీర్ మురళి నాయక్ పేరునుకేంద్ర ప్రభుత్వం ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్‌లో శాశ్వతంగా చెక్కడంతో పాటు, నేషనల్ వార్ మెమోరియల్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచడం మాకు ఎంతోగర్వకారణంగా ఉందని,ఆయన పేరును జాతీయ యుద్ధ స్మారకంలో శాశ్వతంగా చెక్కడం తమ కుటుంబానికే కాదు, మొత్తం జిల్లాకే గర్వకారణమని,తల్లిదండ్రులు శ్రీరామ్ నాయక్ జ్యోతిబాయి తెలిపారు.

# నో డ్రగ్స్... ఎస్ టు లైఫ్

**– గోరంట్లలో నషా ముక్త్ భారత్ అభియాన్ పై విద్యార్థులకు అవగాహన**



**గోరంట్ల, జూన్ 27మనం న్యూస్:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోరంట్ల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్. శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల సూచనలతో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ వనజాక్షి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక, సామాజిక, కుటుంబ పరమైన తీవ్ర నష్టాలు సంభవిస్తాయని వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. అలాగే మాదకద్రవ్యాల నివారణ, ఫిర్యాదులు, పునరావాస సేవల కోసం నషా ముక్త్ భారత్ అభియాన్ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ -- 14446 వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ఏఎన్ఎం శాంతి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త మనోహరమ్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు 5 సం. లోపు చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయబడును

**గాండ్లపెంట, 27 జూన్:** జిల్లా కలెక్టరు, డి ఎండ హెచ్ ఓ పుట్టపర్తి వారి ఆదేశముల మేరకు పల్స్ పోలియో 0-5 ఏజ్ పిల్లలకు నేడు మండల పరిధిలోని 16 మండల కేంద్రములో ఎంపిక కాబడిన 2473 మంది 0-5 ఏజ్ గ్రూప్ పిల్లలకు వాక్సినేషన్ చేయబడును. తదుపరి 29-6-2026 నుండి 30-06-2026 వరకు డోర్ టు డోర్ వాక్సినేషన్ కార్యక్రమము నిర్వహించిబడును. ఈ కార్యక్రమములో భగముగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ గాండ్లపెంట విద్యార్థులచే ర్యాలీ నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ,డాక్టర్ మారుతి ,బాబా ఫక్రుద్దీన్, హెచ్ఎం ప్రసాద్ , స్టాఫ్ నర్స్,లు ఏఎన్ఎంలు, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నవారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకులంలో సమస్యలు సంద్రం

**–చక్కల భూమి పాఠశాలకు స్థలంకు విముక్తి కల్పించాలని విజ్ఞప్తి.**
**–సొంత బోరు లేక నీటి ఎద్దడి. – విద్యార్థులు అవస్థలు.**
**–ఇరుకు గదుల్లో వసతిని, విద్యాభ్యాసం కొనసాగింపు.**
**– వర్షం వస్తే డైనింగ్ హాల్‌లో కూర్చోడానికి స్థలం లేదు.**
**– నూతన భవన నిర్మాణానికి రూ, లక్షల్లో నిధులు మంజూరు.**

**కుందుర్పి జూన్ 26, మనం న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే ఎపిబిసి రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాలలో అనేక సమస్యలు రాజ్యమేలు తున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గురుకల పాఠశాలను సమస్యలు పైన మనం సినీయర్ జర్నలిస్ట్ పరిశీలిం చారు. కాగా పాఠశాలలో సొంత బోరు లేకపోవడంతో విద్యార్థులు నీటి ఎద్దడి తో ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా నీటి సమస్యను తీర్చే ప్రయత్నంకై ఇప్పటికే రెండు బోర్లు పాఠశాల ప్రాంగణంలో తవ్వించిన భూగర్భ జలాలు అడగంటి నీటి సమస్య తీరడం తప్పలేదు. తాగునీటికి, వంటకు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకు గదులుతో విద్యార్థులు చదు వులు ఇబ్బందులు పడుతున్నారని, నీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబుకు వినతిపత్రాన్ని సమర్పించామని ఆ పాఠశాల కమిటీ చైర్మన్,డి,కెంచప్ప తెలిపారు. ఈ పాఠశాలలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యాభ్యాస వసతి సౌకర్యం కలదు. ఇందులో 240మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. నూతన భవనం నిర్మాణాన్ని స్థల సమస్య తీరక కాలయాపన జరగడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇరుకు గదుల్లో ఇబ్బందులు:** పాఠశాలలో ఇరుకు గదుల మధ్యన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలికముగా స్థానిక యస్,సి హాస్టల్ భవనం లోనే వసతి, విద్యాభ్యాసం కొనసాగుతుండటంతో మౌలిక సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం వసతిగృహం మరియు పిల్లలకు విద్య అభ్యసించడానికి వేరువేరుగా ఉంటే అనువుగా ఉండేదిని విద్యా కుసుమాలు భావిస్తున్నాయి. వసతిని విద్యాబ్యాసం రెండు ఇక్కడే కొనసాగ డంతో విద్యార్థులకు ఇబ్బందిగా తలెత్తింది.

**డైనింగ్ హాల్ సమస్య:** డైనింగ్ హాల్‌లో స్థలం సరిపోక వర్షం చినుక పడితే విద్యార్థులకు కూర్చోడానికి ఇక్కట్లు తప్పడం లేదు. సరైన భవన సముదాయం వసతి లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

**నిధులు మంజూరు:** పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ,26 లక్షల్లో నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. కుందుర్పి గ్రామానికి చెందిన పాముర్తి, గంగమ్మ తనకు వున్న 5ఎకరాల పొలమను కుందుర్పి రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 204-2ూ లో ఐదు



ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వంకు గురుకుల పాఠశాల నిర్మాణం భవనంకు తహశీల్దార్ కార్యాలయంలో అనేక నెలలు క్రితమే స్వచ్ఛందంగా పొలంను దాన వితరణ చేసి తన ఉదార స్వభావాన్ని చాటు కున్నారు.ప్రస్తుతం స్థల సమస్య పరిష్కారం కాలేదు.ఈస్థలం సమస్య చుక్కల భూమి కావడంతో పరిష్కారం ఆలస్యంగా నెలకొనేలా మారింది. తద్వారా ఈ స్థలం చుక్కల భూమి జాబిత నుంచి విముక్తి కలిగించడానికి చాలా అవరంగా వుంది. దీంతో విద్యార్థులు శాశ్వత భవనం కోసం వెయి కళ్ళుతో ఎదురు చూస్తున్నారు. నూతన ఎపిబిసి గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి అయితే సమస్యలు పరిష్కారానికి నోచుకోంటాయని విద్యార్థులు , ప్రిన్సిపాల్, కమిటీ చైర్మన్ లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 2026 ఏప్రిల్ 16న గురుకుల స్థల సమస్య చుక్కల భూమి జాబితాలో పడినందున దిన్ని విముక్తి కల్పించాలని కోరుతూ ప్రిన్సిపాల్, అస్రత్ వలి ఆ పాఠశాల కమిటీ చైర్మన్, డి,కెంచప్ప లు కలసి మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దాసరి, ఓబులేసు కు, 2026 ఏప్రిల్ 10న కళ్యాణ దుర్గం, ఆర్,డి,ఓ వసంత బాబు అధికారులుకు వినతి పత్రంను సమర్పించి ఈ విషయంలో చుక్కలు భూమి విముక్తి కల్పించాలని కోరారు.ఇదే విషయంను తమకు న్యాయం చేయాలని ఆకాంక్షించి కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని సురేంద్రబాబుకు వినతి పత్రాన్ని ప్రిన్సిపాల్, చైర్మన్‌లు అందజేశారు. గురుకుల పాఠశాల నెలకొన్న సమస్యలుపైన స్థానిక ప్రిన్సిపాల్ అశ్రత్ వలిని మనం సినియర్ జర్నలిస్ట్ పాఠశాలలో నేరుగా కలసి ఈసమస్యలు పైన వివరణ కోరగా, పాఠశాలలో నీటి ఎద్దడి, విద్యార్థులకు ఇరుకు గదుల్లో ఇబ్బందులు, డైనింగ్ హాల్ ఇరుకు ,సౌకర్యం లేమి, వర్షం పడితే విద్యార్థులు ఎక్కడ కూర్చోవాలో భోజనం చేయడానికి ఇబ్బందులు పడే సమస్యలు వున్నమాట వాస్తవం అన్నారు. అదేవిధంగా ఏపీ బీసీ నూతన పాఠశాల స్థలం విషయంలోను పై తెలిపిన సమస్యలు కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు దృష్టికి తాము తీసుకెళ్లామని , విటిని త్వరత గతిన పరిష్కరించేలా న్యాయం చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే ఆర్డీవో వసంత్ బాబు స్పందించి ఈ స్థల విషయంలో 2005 సంవత్సరం 2016 వరకు పాత అడంగులను, సబ్ డివిజన్ అయిందా లేదా ఆ పత్రాలను తీసుకోరావాలని కోరారు. ఈ సమస్య 10 రోజులు లోగా జిల్లా కలెక్టర్ రివ్యూ మీటింగ్స్ లో చుక్కల భూమి జాబితా నుంచి విముక్తి కల్పించేలా చర్చిస్తామని ఆర్డీవో చెప్పరని తెలిపారు. ఏది ఏమైనా మహాత్మ జ్యోతిరావు పూలే ఏపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ భవన నిర్మాణానికి నూతన స్థల సమస్య చుక్కల భూమి జాబితాలో నుంచి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకోవాలసిన అవశ్యకధ ఎంతైన వుందని మండల ప్రజలు కోరుతున్నారు.

# తహసీల్దార్లు ప్రతి ఫారాన్ని తప్పనిసరిగా వెరిఫై చేయాలి





- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో బీఎల్ఓల పాత్ర కీలకం
- డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, జూన్ 27మనం న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా వెరిఫై చేయాలని, బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) పాత్ర ఈ కార్యక్రమంలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి జూలై 14లోపు ప్రత్యేక సవరణను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ--2026పై మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, 1,576 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం ఓటర్ల సంఖ్య 14,23,839గా ఉందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బీఎల్ఓ చొప్పున మొత్తం 1,576 మంది బీఎల్ఓలను, పర్యవేక్షణ కోసం 156 మంది బీఎల్ఓ సూపర్‌వైజర్లను నియమించినట్లు వెల్లడించారు. జూన్ 27 మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో 13,25,147 ఫారాలు పంపిణీ చేయగా, ఇది 93.07 శాతం పూర్తయిందని తెలిపారు. అలాగే 2,83,066 ఫారాల డిజిటలైజేషన్ పూర్తై 19.88 శాతం పురోగతి నమోదైందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఓలు అన్ని రకాల ఫారాలపై పూర్తి అవగాహనతో పని చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్ఓ కొండయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తిలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్ భవనాల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి

: బి. మోహన్ నాయక్.



**గుత్తి, జూన్ 27: ( మనం న్యూస్ ):** గుత్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. మోహన్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుత్తి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ మోడల్ కళాశాల ఆవరణలో విద్యార్థినులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, గుత్తిలో నిర్మాణంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బాలురు మరియు బాలికల హాస్టల్ భవనాలు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలు లేకపోవడంతో వారి విద్యాభ్యాసం దెబ్బతింటోందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు చదివించే స్థోమత లేక కొంతమంది విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు జరిపిస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల నిర్మాణాలపై నిర్లక్ష్య వైఖరి కొనసాగుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాలను పూర్తి చేసి విద్యార్థులకు అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానస, సాలమ్మ, వరలక్ష్మి, సావిత్రి, చంద్రకళ, మౌనిక, మహాలక్ష్మి, భార్గవి, చిట్టెమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల ధైర్యం ముందు దొంగ తోకముడిచాడు

–కత్తితో బెదిరించినా... వెనక్కి తగ్గని వృద్ధురాలు
–చైన్ లాక్కెళ్లే యత్నం విఫలం... దొంగ పరారీ
–ఇంట్లోకి చొరబడి బంగారం కోసం దాడి
–కేకలతో ఉలిక్కిపడ్డ కాలనీ... సీసీ కెమెరాల్లో దొంగ కోసం వేట
– ధైర్యంగా ప్రతిఘటించిన దంపతులు... తప్పించుకున్న దుండగుడు

**గోరంట్ల, జూన్ 27 మనం న్యూస్ :**

గోరంట్ల మండలంలోని గుమ్మయ్యగారిపల్లి క్రాస్ సమీపంలో హిందూపురం రోడ్డులో నివాసముంటున్న వృద్ధ దంపతుల ఇంట్లో శనివారం సాయంత్రం ఓ దొంగ కత్తితో చొరబడి బంగారు చైన్ దోచుకెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. అయితే దంపతులు ధైర్యంగా ప్రతిఘటించడంతో దొంగ పరారయ్యాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, రెడ్డిరాజు పాల ప్యాకెట్ తీసుకురావడానికి బయటకు వెళ్లగా, ఇంట్లో ఆయన భార్య సరస్వతి ఒంటరిగా ఉన్నారు. ఇదే అదనుగా భావించిన దొంగ ఇంటి వెనుకవైపు నుంచి గోడ దూకి లోపలికి ప్రవేశించాడు. ఈ సమయంలో తిరిగి వచ్చిన రెడ్డిరాజు దొంగను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, శబ్దం విని సరస్వతి బయటకు వచ్చి కేకలు వేశారు. దీంతో దొంగ ఆమె మెడలోని బంగారు చైన్ లాక్కెళ్లేందుకు ప్రయత్నించగా, ఆమె కూడా ప్రతిఘటించడంతో మెడకు గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు అప్రమత్తమవుతుండటంతో దొంగ అక్కడి నుంచి పరారయ్యాడు. దంపతుల ధైర్యంతో చోరీ యత్నం విఫలమైంది. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ బోయ శేఖర్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించి, పరిసర ప్రాంతాల సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.





# రద్దీ బస్సులో బంగారం మాయం

–గోరంట్లలో మహిళ బ్యాగులోని ఐదున్నర తులాల బంగారు నగలు చోరీ

–సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**గోరంట్ల, జూన్ 27 మనం న్యూస్:** గోరంట్ల పట్టణంలో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ బ్యాగులోని ఐదున్నర తులాల బంగారు నగలు మాయమైన ఘటన కలకలం రేపింది. మండలంలోని సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుస్మిత హిందూపురం వెళ్లేందుకు గోరంట్ల బస్టాండ్ సర్కిల్ వద్ద బస్సు ఎక్కారు. బంగారు నగలను పర్సులో ఉంచి, ఆ పర్సును బట్టల బ్యాగులో పెట్టుకున్నట్లు తెలిపారు. కదిరి--హిందూపురం ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండగా ఆమె బస్సులో ఎక్కారు. గోరంట్ల ఆర్టీసీ బస్టాండ్ నుంచి బయలుదేరిన అనంతరం స్టేట్ బ్యాంక్ సమీపానికి చేరుకున్న సమయంలో బ్యాగును పరిశీలించగా బంగారు నగలు ఉన్న పర్సు కనిపించలేదు. వెంటనే బస్సును ఆపించి వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాధితురాలు గోరంట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న సీఐ బోయ శేఖర్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు.

# దానాలలోకల్లా అన్నదానం గొప్పది...

– రామ్ చరణ్ యాదవ్



**శింగనమల జూన్ 27 మనం న్యూస్:** అనంతపురం జిల్లా శింగనమల మండలం జాతీయ రహదారి, అమరావతి రోడ్డు శింగనమల క్రాస్ లో శ్రీ ఋష్య శృంగమహాముని, శ్రీ గంపమల్లయ్య స్వామి శ్రీ రంగరాయలు వారి జ్ఞాపకార్థంగా 52 వ శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జె. రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ 52 వారాలు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. ఈరోజున శ్రీ ఋష్య శృంగ మహాముని, శ్రీ గంప మల్లయ్య స్వామి జ్ఞాపకార్థం స్వామి వారికి పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు అన్నదాత శింగనమల మండలం సి. బండమీదపల్లి గ్రామానికి చెందిన ఉప్పర నీరుగంటి హరిప్రసాద్ వారి భార్య ఉప్పర రమాదేవి వారి కుటుంబం 25,కేజీ ల బియ్యం ప్యాకెట్ , శింగనమల గ్రామానికి చెందిన టీచర్ కృష్ణారెడ్డి వారి భార్య రుక్మిణి అమ్మ అన్నదానానికి 10 కేజీల బెల్లం సహాయం చేశారు. వారికి వారి కుటుంబానికి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము. ఈ 52 వారాలు అన్నదాన కార్యక్రమానికి స్వామివారి భక్తుడు గోవిందరాయుని పేట గ్రామానికి చెందిన ఏకుల ఆది నరసింహులు టమోటాబాక్స్ కూరగాయలు అందిస్తున్నారు. అలాగే అనంతపురం కాయగూరల బాబయ్య పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు. అలాగే 52 వారాల అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో పెద్దమట్లగొంది సురేంద్ర యాదవ్,పొప్పక వీరయ్య బండమీదపల్లి కాయల ఆనంద్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా లోని ప్రజలు, శింగనమల మండలం, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులందరికీ ఆ శ్రీ ఋష్య శృంగ మహాముని, గంపమల్లయ్య స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము.

# కూలీలు అందరికీ పని కల్పించాలి లేదంటే ఎవరికీ వద్దు

–నిజవల్లి ఫీల్డ్ అసిస్టెంట్ పక్షపాత వైఖరిపై
–ఎస్సీ కాలనీ వాసుల ఆగ్రహం.
– కొంతమందికే ఉపాధి హామీ పనులు
– మిగిలిన వారు ఇంటికే పరిమితం
–ఎంపీడీవో లక్ష్మీ శంకర్‌కు మొరపెట్టుకున్న కూలీలు

**కుందుర్పి జూన్ 26 మనం న్యూస్:** కూలీలు అందరికీ పని కల్పించాలని, లేనిపక్షంలో ఎవరికి పని కల్పించవద్దని యం,పి,డి,ఓ , అధికారి వారికి కూలీలు ప్రజలు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నిజవల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కొంతమందికే ఉపాధి హామీ పనులు కల్పిస్తూ మిగిలిన వారికి పని కల్పించకపోవడంపై స్థానిక ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై వారు ఎంపీడీవో లక్ష్మీ శంకర్ ను కలిసి తమ ఆవేదనను వెల్లడించారు. బికొంతమంది పనికి వెళితే కొంతమంది ఇంటి దగ్గరే ఉండాల్సి వస్తోందని చెప్పారు. పని కల్పిస్తే అందరికీ కల్పించాలి లేదంటే ఎవరికీ కల్పించకూడదుని సూచించారు. కొంతమంది పనికి పోతుంటే మేము ఇంటి దగ్గర ఉండి కాలయాపనం చేయాల్సి వస్తోందని అని ఆ కాలనీ వాసులు ఎంపీడీవో అధికారి ఎదుట వాపోయారు. ఒకే గ్రామంలో ఒకే కాలనీలో ఉంటూ కొందరికి మాత్రమే పని దొరకడం, మరికొందరు ఖాళీగా ఉండటం తమకు మనస్తాపం కలిగిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దింతో వారు వెనుదిరిగారు.



పనులు అందరికీ కల్పిస్తాంని ఎంపీడీవో హామీ:

బాధితుల ఫిర్యాదును స్వీకరించిన ఎంపీడీవో లక్ష్మీ శంకర్, కూలీలుకు పని కల్పించడానికి పిడి కార్యాలయంకు సిఫార్సు చేసాని,అక్కడ అప్లోడ్ కాకపోగా ఆలస్యం కాగా, అప్లోడ్ కాగానే రెండు, మూడు రోజుల్లో పనులు కల్పిస్తామని ,కూలీ పనులు అందరికీ సమానంగా పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

**నల్లచెరువు, జూన్ 27 మనం న్యూస్:** నేడు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక కేంద్రం నుండి రైల్వే స్టేషన్, ప్రధాన వీధి, హైవే మీదుగా పోలీస్ స్టేషన్ వరకు డప్పు వాయిద్యాలతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గతంలో చుక్కలు వేయించుకున్న పిల్లలకు కూడా మరోసారి వేయించాలని తెలిపారు. అనంతరం సీహెచ్‌వో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, పోలియో వ్యాధి నుంచి పిల్లలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు రెండు చుక్కలు వేయించాలని సూచించారు. ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ సిబ్బంది, గార్డెన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొని పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు సహకరించండి

**గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం**



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 27 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసాం, ఎన్ని తిరిగి తీసుకున్నాం, అన్ని వివరాలు తెలియజేసారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ను పారదర్శకంగా చేపట్టేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఏలను ఎక్కువ మందిని నియ మించాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సమా వేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, తెలుగుదేశం ప్రతినిధి నారా యణస్వామి, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, జనసేన పార్టీ ప్రతినిధి కిరణ్ కుమార్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి సోమశేఖర్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలి, సిపిఐ (ఎం) ప్రతి నిధులు బాలరంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అందమైన జీవితానికి రెండు పల్స్ పోలియె చుక్కలు చాలు



**కుందుర్పి జూన్ 26 మనంన్యూస్ :** సమాజంలో అందమైన జీవితానికి రెండు పల్స్ పోలియె చుక్కలు చాలు అని, రెండు పోలిమె చుక్కలు తోనే పోలియె రహిత సమాజం నిర్మిద్దాంని ఆదిశగా మనమందరం ముందుకు పయనిద్దామని ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బిసి,తిమ్మప్ప పిలుపునిచ్చారు. శనివారం మండలం అప్పిలేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామ ఎ,యన్,యం,భార్గవి ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ గ్రామ పూర విదులులో చేపట్టారు. ఈ సందర్భంగా బి.సి. తిమ్మప్ప మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. అందమైన జీవితానికి రెండు చుక్కలు చాలు అని నినదించారు. ఆదివారం జూన్ 28న జరిగే పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రులు తమ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని కోరారు. పిల్లలు భవిష్యత్ కోసం పల్లపోలియె కార్యక్రమం ఎంతో అవసరమన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బలపేతం అవుతుంది, పోలియో చుక్కలు నుంచి మీ పిల్లలను రక్షించండి, ఈనెల 28న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం, అని విద్యార్థులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త విజయమ్మ ,పాఠశాల ఉపాధ్యాయిని జయశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన శోధన పల్లి టిడిపి నాయకులు

**శింగనమల జూన్ 27 మనం న్యూస్:**



సింగనమల నూతన ఎస్ఐ ఖ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శోధన పల్లి తెలుగుదేశం నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అట్టే రామాంజనేయులు గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకిల ఆదినారాయణ సింగనమల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు డాల్ వీరనారాయణ చిన్న చౌడప్ప జానకొండ శ్రీనివాసులు తిరుపాలు ఏకల లక్ష్మయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## సర్ ఓటర్ల పై అవగాహన సదస్సు...

## నియోజకవర్గ పరిశీలకులు డేగల కృష్ణమూర్తి...

**శింగనమల జూన్ 27 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ శిశీగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం BLA(SIR) ల అవగాహన కార్యక్రమం ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో శిశీగనమల నియోజకవర్గ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు గార్లదిన్నె మండలంలో మండల పార్టీ కన్వీనర్ పాండు నియోజవర్గ (ా×=) పరిశీలకులు రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి సౌత్ డిస్ట్రిబ్యూట్ చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు మాజీ జెడ్పిటిసి గుర్రం ఆదినారాయణ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ నాగభూషణ పాల్గొన్నారు ఈ సర్వసభ సమావేశం మరియు సర్ ఓటర్ల పై బూత్ లెవెల్, క్లస్టర్లు, బూతు కన్వీనర్లు, కో కన్వీనర్లు, బి ఎల్ ఏ లు సర్ ఓటర్లపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది



## గోవిందా నామస్మరణతో మార్మోమోగిన గూగూడు





**నార్పల జూన్ 27 మనం న్యూస్ :** అశేష భక్తజనకోటి చేత పూజలను, మొక్కులను గత పది రోజులుగా చెల్లించుకున్న గూగూడు కుల్లాయి స్వామి శనివారం వైభవోపేతంగా భక్తజనుల మధ్య అగ్నిగుండ ప్రవేశం చేసి జలధికి తరలి వెళ్ళాడు. తమ ఇష్ట దైవం గూగూడు కుల్లాయి స్వామి అగ్నిగుండ ప్రవేశాన్ని కనులారా తిలకించి భక్తజనులు పులకించిపోయారు. కుల్లాయిస్వామి అగ్నిగుండ ప్రవేశం సందర్భంగా భక్తాదులు గోవిందా .. అంటూ దిక్కులు మారుమోగేలా స్మరించారు. కుల్లాయి స్వామి జలధి కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తజనులతో గూగూడు గ్రామం కిక్కిరిసిపోయింది. గ్రామ వీధులతోపాటు సమీప కొండ ప్రాంతాలు కూడా భక్తజనులకు ఆవాసాలుగా మారిపోయాయి. గూగూడు బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తాదులకు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకొని బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా ముగించారు. బ్రహ్మోత్సవాల మొదట్లో అధికార యంత్రాంగం సౌకర్యాలు కల్పించడంలో కాస్త తడబడిన, తరువాత భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంది. బ్రహ్మోత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ పటిష్టమైన ప్రణాళికతో నిత్యం పర్యవేక్షణ చేశారు. బ్రహ్మోత్సవాల్లో పోలీసు దళాలు భారీగా తరలివచ్చారు. పికెటింగ్స్ ఏర్పాటు చేసి భక్తాదుల రాకపోకలను, వాహనాల పార్కింగ్, ఆలయ ప్రాంగణం లో మోహరింపు చేశారు. అధికార యంత్రాంగం బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడం, పారిశుధ్యం ఏర్పాటు, భక్తులకు వసతి కల్పన పై ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే బం డారు శ్రావణి శ్రీ బ్రహ్మోత్సవాలపై ప్రత్యేకంగా ప్రతిరోజు పర్యవేక్షిం చారు. అధికారులకు భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని దిసానిర్దేశం చేస్తూ వచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ నాగార్జున,ఆలయ ఈవో సాకేతపురం శోభ, గ్రామ పెద్దలు షేక్ జాఫర్ వలి, ఆలయ మాజీ చైర్మన్ రాజన్న గ్రామస్తుల సహకారంతో కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం రోజు ప్రశాం తంగా ముగిశాయి. 29వ తేదీన కుళాయి స్వామి చివరి దర్శనంతో బ్రహ్మోత్సవాలు చివరి అంకం ముగుస్తుంది. రెవెన్యూ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, ఆర్డీఓలు, సర్వే శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాలకు చెక్... శ్రీ సత్యసాయి జిల్లాలో విశేష ఫలితాలు

- **గతేడాదితో పోలిస్తే ప్రమాదాలు 30శాతం మరణాలు 32శాతం తగ్గింపు**
- **జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ సమీక్షలో కీలక ఆదేశాలు**

**పుట్టపర్తి, జూన్ 27 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో రహదారి ప్రమాదాల నివా రణకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రమాదాలు 30 శాతం, మం ణాలు 32 శాతం తగ్గాయని వెల్లడించారు. శనివారం



కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రత సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో ప్రమాదాల నివారణ చర్యలపైసమగ్రంగా చర్చించారు. జిల్లాలో గుర్తించిన 26 ప్రమాదకర ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్, సోలార్ లైట్లు, రిఫ్లెక్టివ్ స్టడ్స్ ఏర్పాటు చేయడం, గుంతల పూడ్చివేత, దెబ్బతిన్న రహదారుల మం మ్మతులు చేపట్టడం వంటి చర్యలను సమీక్షిం చారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట డెలినేటర్లు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని



కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. లేపాక్షి, కోరేవాండ్లపల్లి, గోరంట్ల, రెడ్డిచెరువు కట్ట తదితర ప్రాంతాల్లో రహదారి భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయం, నిరంతర పర్యవేక్షణతో జిల్లాలో రహదారి ప్రమాదాల రేటు గణనీయంగా తగ్గిందని సమావేశంలో అధికారులు వెల్లడించారు

## భూ రీసర్వేలో జాప్యానికి తావులేదు...పీజీఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**- సమన్వయంతో పనిచేసి ప్రజలకు వేగంగా రెవెన్యూ సేవలు అందించాలి..నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జేసీ మౌర్య భరద్వాజ్**




**పుట్టపర్తి, జూన్ 27మనం న్యూస్ :** జిల్లాలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

శనివారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో రీసర్వే, పీజీఆర్ఎస్ పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక భూ రీసర్వే కార్యక్రమంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా పనులను పూర్తి చేయాలని, భూ సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సర్వే సిబ్బంది, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజలకువైభవోపేతంగా జలధికి తరలిన కుల్లాయిస్వామి పాల్గొన్నారు.